"అల్లుకున్న తీగలు... పొంచి ఉన్న ప్రమాదం"

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలో స్థానిక ఎన్టీఆర్ కాలనీ గ్రామ సచివాలయం 1 ఎదురుగా ఉన్న విద్యుత్ స్తంభం చుట్టూ మొక్కలతో ప్రమాదం పొంచి ఉంది. విద్యుత్ స్తంభం చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి తీగ మొక్కలు పై వరకు ఎగబాకి వైర్లతో పాటు విద్యుత్ స్తంభాన్ని పూర్తిగా కమ్మేశాయి. దీంతో విద్యుత్ సరఫరా లో అంతరాయంతో పాటు ప్రమాదాలు జరగవచ్చని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం నేపథ్యంలో విద్యుత్ సరఫరా పై అప్రమత్తంగా ఉండాల్సిన విద్యుత్ అధికారులు మాత్రం నమ్మకనీరెత్తిన విధంగా వ్యవహరించడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకముందే విద్యుత్ అధికారులు స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

విద్యారంగంలో విశేషసేవలందించిన కోడ శారదకు రాష్ట్రపతిచే అవార్డు

విశాలాంధ్ర-పలాస: చత్తిష్ఘడ్ భిలాయిలో విద్యారంగంలో విశేష సేవలు అందించి తెలుగు సమాజానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముచే అవార్డును అందుకున్న మందస మండలం ఎర్రముక్కం పంచాయతీ నొల్లూరు గ్రామానికి చెందిన కోడ శారదను భిలాయి యువజన సేవా సంఘం సిగల పుట్టుగ గ్రామస్తులు శుక్రవారం పూల మాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు మద్దు షణ్ముఖరావు మాట్లాడుతూ విద్యారంగంలో శారద చేసిన కృషి సాధించిన కీర్తిప్రతిష్టలు తెలుగు ప్రజలు అందరికీ గర్వకారణమని, సమాజానికి ఎంతో ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దు జానకిరావు, మద్దు ఢిల్లీ రావు, మద్దు దాలయ్య, మద్దు సుమిత్ర,మద్దు జ్యోతి మద్దు శ్రీనులు పాల్గొన్నారు.

అన్న సంతర్పణలో పాల్గొన్న ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: శ్రీ వరసిద్ధి వినాయక నవరాత్రుల్లో భాగంగా పట్టణంలో జగన్నాథపురం, శివనగర్ కాలనీలో నియోజకవర్గ ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విఘ్నేశ్వరున్ని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేసి, స్వామివారి తీర్థ, ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం రమణమూర్తి భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో టిడిపి ప్రతినిధులు, కింజరావు రామారావు, వీస కృష్ణ, కోట అప్పలస్వామి, సరిపల్లి మధు, కేలం చిరంజీవి, చలపాక మల్లేశ్వరరావు, గొలివి రామారావు, చింతు రమణ, వరదరాజులు తదితరులు పాల్గొన్నారు.

నీలమణి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే గోవిందరావు

విశాలాంధ్ర -జలుమూరు: ఉత్కలాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ నీలమణి దుర్గ అమ్మవారిని శుక్రవారం పాతపట్నం శాసన సభ్యులు మామిడి గోవిందరావు దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాదాయ శాఖ కార్య నిర్వహణ అధికారి వాసుదేవరావు సిబ్బంది ఆయనకు స్వాగతం పలికారు. ఆలయ ప్రాంగణంలో పద్ద కరుణ లోకేశ్వరరావు నిర్మించిన వసంత గృహాని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక చింతన దైవ కార్యక్రమాల కోసం భక్తులు ఇటువంటి సౌకర్యాలు కల్పించడం ఆనందానికి మని ఎమ్మెల్యే గోవిందరావు అన్నారు. ఆయనతోపాటు పాతపట్నం మండలం టిడిపి అధ్యక్షులు పి. బాబ్జి నియోజకవర్గ కార్యకర్తల అభిమానులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం తోనే ఆరోగ్యం...

విశాలాంధ్ర-హిరమండలం: పౌష్టికాహారం తోనే మహిళ లు ఆరోగ్యం గా జీవించవచ్చని కొత్తూరు సీడీపీఓ వి విమల కుమారి అన్నారు. శుక్రవారం హిరమండలం మేజర్ పంచాయతీ లోని నౌగూడ అంగన్వాడీ సెంటర్ లో పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ విమల కుమారి మాట్లాడుతూ ప్రతీ ఒక్క గర్భిణీ స్త్రీ పౌష్టి కాహారం భుజించడం వల్ల ఆరోగ్యకరమైన బిడ్డ లకు జన్మ నివ్వ వచ్చని, బాలింత లు పోశకాహారం తీసుకో వడం ద్వారా బిడ్డ లకు తల్లి పాలు సమృద్ధి గా అందజేయవచ్చని తెలియజేశారు. అలాగే ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలు ద్వారా బాలింత లకు, గర్భిణీ లకు, చిన్న పిల్లలు కు మంచిపౌష్టి కాహారం అందిస్తుందని వినియోగించు కోవాలని కోరారు. బాల్య వివాహ లుకు ఎవరు ప్రోత్సహించవద్దని తెలియజేశారు. అమ్మాయిలకు 18 సంత్సరాలు నిండిన తరువాతే వివాహం చేయడం మంచిదని తెలిపారు. పోషకాహార వారోత్సవాలు సెప్టెంబర్ 1 నుంచి 30 వరకు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ డి సుందరమ్మ, ఈఓ వై ఎస్ ఆర్ మూర్తి, హెచ్ వి రోజా రాణి, సూపర్ వైజర్లు కె సుధావాణి, వై ఈశ్వరి, గౌ స్వాబేగం, అంగన్వాడీ కార్యకర్తలు, మహిళ లు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన అవసరం: సీఐ

విశాలాంధ్ర-జలుమూరు: గ్రామ స్థాయిలో పాఠశాలలో జరుగు తున్న విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. మండల కేంద్రం సారవకోట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల అలుదు పాఠశాలలో శుక్రవారం జరిగిన లీగల్ అవేర్నెస్ ప్రోగ్రాం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపకూడదని మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని అపరిచిత వ్యక్తులతో సెల్ఫోన్లో వీడియో కాల్ మాట్లాడకూడదని సైబర్ నేరాలతో ఇరుక్కోకూడదని పలు విషయాలు వివరించారు. చదువుతో పాటు మాటల్లో కూడా పాల్గొని ప్రావీణ్యం సంపాదించుకోవాలని తెలియజేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మద్దు వెంకటరమణ, హెచ్ఎం సారవకోట సబ్ ఇన్స్పెక్టర్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రిగ్స్ కబడ్డీ పోటీల్లో సత్తాచాటిన పోలవరం విద్యార్థులు



విశాలాంధ్ర-టెక్కలి: 12 తారీకు మండల స్థాయిలో జరిగిన గ్రిగ్స్ మరియు ఎస్జీఎఫ్ఐ కబడ్డీ బాలురు విభాగంలో టెక్కలి మండల విజేత లుగా జడ్పిహెచ్ఎస్ పోలవరం విద్యార్థులు నిలిచారు. అలాగే మండల స్థాయిలో జరిగిన ఎస్జిఎఫ్ఐ సెలక్షన్స్ లో పోలవరం చెందిన అండర్ 17 విభాగంలో ఏ పవన్, ఎస్ చరణ్, జి జస్వంత్, జి సంతోష్, అండర్ 14 విభాగంలో ఎం చరణ్ సెలెక్ట్ అయ్యారని ప్రధానోపాధ్యా యులు తెలియజేశారు. గెలుపొందన బాలుర టీం ని నియోజకవర్గ స్థాయిలో కూడా మంచి ఫలితాలు సాధించాలని పాఠశాల హెచ్ఎం పి విలియమ్స్ ఆశీర్వదించారు. గెలుపొందిన విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది వ్యాయామ ఉపాధ్యాయుడు జగదీశ్వరరావు అభినందించారు.

క్రైమ్ అదనపు ఎస్పీగా శ్రీనివాసరావు బాధ్యతలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: జిల్లా క్రైమ్ అదనపు ఎస్పీ గా పి శ్రీనివాసరావు శుక్రవారం ఉదయం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన ఛాంబర్ లో బాధ్యతలు చేపట్టారు. అనంతరం అదనపు ఎస్పీ శ్రీనివాసరావు ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.వి మహశ్వర రెడ్డి వారిను మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చని అందజేశారు. ఈయన ప్రస్తుతం కాశీబుగ్గ సబ్ డివిజన్ డిఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తూ పదోన్నతి పై (క్రైమ్) అదనపు ఎస్పీగా బాధ్యతలు చేపట్టారు.

డ్రగ్స్, గంజాయి రహిత జిల్లాగా మారుద్దాం

జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: డ్రగ్స్, గంజాయి రహిత ప్రాంతంగా జిల్లాను మార్చేందుకు, యువత ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే వాటి వినియోగాన్ని పూర్తిగా రూపుమా ఎందుకు ప్రజలందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యం, సంబంధిత శాఖల మధ్య సమన్వయం, పరస్పర సహకారంతోనే ఇది సాధ్యమవుతుందన్నారు. కలెక్టర్ కార్యాలయంలో జిల్లా స్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ (ఎన్సీఓఆర్డీ) కమిటీ సమావేశంలో జిల్లా ఎస్పీ కేవీ.మహేశ్వర్ రెడ్డి తో కలసి ఆయన మాట్లాడారు. జిల్లాలో గంజాయి, ఇతర డ్రగ్స్ వాడకాన్ని అరికట్టేందుకు తీసుకుంటున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగం, వాటికి సంబంధించిన ఫిర్యాదుల నమోదు, అలాగే డి-అడిషన్ కేంద్రాల సేవలకి టోల్ ఫ్రీ నెంబర్ 14446 పని చేస్తున్నదని పేర్కొన్నారు. తమ సమస్యలు, ఫిర్యాదులు ఈ నెంబర్ ద్వారా తెలియజేయవచ్చన్నారు. రిమ్స్ ఆసుపత్రిలో డి-అడిక్షన్ సెంటర్ ను కూడా పూర్తిస్థాయిలో నిర్వహిస్తామన్నారు. గంజాయి విక్రయాలు, వినియోగం జరగకుండా కఠిన చర్యలు తీసుకున్నట్లు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కేవి.మహేశ్వర్ రెడ్డి చెప్పారు. ఈ ఏడాది గంజాయి విక్రయిస్తున్న 50 మందిపై సస్పెక్ట్ షీట్, ఏడుగురి పై రౌడీ షీట్ తెరిచామన్నారు. యాంటీ డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేసి, 184 కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, ఈ ఏడాది ఇప్పటి వరకు 391 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, 17మంది నిందితులను అరెస్టు చేసినట్టు వివరించారు. గంజాయి వ్యాప్తిని మరింతగా అరికట్టేందుకు అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయం ఎంతో అవసరమని అన్నారు. సమావేశంలో ఆర్డీవోలు సిహెచ్ రంగయ్య, భరత్ నాయక్, డీఎస్పీలు సిహెచ్. వివేకానంద, శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ బి.మీనాక్షి, జిల్లా వ్యవసాయ అధికారి కే. శ్రీధర్, డిటిసి చంద్రశేఖర్ రెడ్డి, అటవీ శాఖ, డ్రగ్ కంట్రోల్, విద్యాశాఖ, పోలీస్ ఇన్స్పెక్టర్లు, రవాణా, ఆర్టీసీ, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో (ఎస్ఈబీ), తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడుకి అభినందనలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: శ్రీకాకుళం యూత్ ఐకాన్, స్వర్గీయ కింజరాపు ఎర్రంనాయుడు కుమారుడు, కేంద్ర విమానయాన మంత్రి యువనేత కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆసియా పసిఫిక్ సభ్య దేశాల చైర్మన్గా ఏకగ్రీవంగా ఎన్నికైనందుకు గురజాడ విద్యా సంస్థల అధినేత జి. వి. స్వామి నాయుడు అభినందనలు తెలిపారు. జిల్లా ఖ్యాతి రామ్మోహన్ నాయుడు వలన సభ్య దేశాలలో ఇనుమడించిందని, అతను తమ విద్యా సంస్థల పూర్వ విద్యార్థి కావటం ఆనందదాయకమన్నారు. కేంద్ర మంత్రిగా ఉంటూ ఇంతటి గొప్ప పదవి విన్న వయసులో రావటం సంతోషకరమని తమ హర్షం ప్రకటించారు.

ఏచూరి మృతి పట్ల ఐజేయు సంతాపం

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: సిపిఎం జాతీయ కార్యదర్శి గానే కాకుండా, దివంగత సీతారాం ఏచూరి జర్నలిస్టుగా సుప్రసిద్ధుడని ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లి ధర్మారావు గుర్తుచేస్తూ, మరణం పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. పార్టీ అధికార వారపత్రిక' పీపుల్స్ డెమోక్రసీ' కి చాలా ఏళ్లు సంపాదకుడిగా పని చేశారని, కొన్ని జాతీయ ఇంగ్లీషు పత్రికలకు కాలమిస్ట్ గా వ్యాసాల రాశారని ధర్మారావు తెలిపారు. ఆయన భార్య సీమా చిస్తీ కూడా జర్నలిస్టేనని, బీబీసీ హిందీ విభాగానికి, ఇండియన్ ఎక్స్ప్రెస్ పత్రిక ఢిల్లీ రెసిడెంట్ ఎడిటర్ గా పనిచేశారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం' ది వైర్' అనే పోర్టల్ కు ఎడిటర్ గా ఉన్నారని తెలిపారు. వారి కుటుంబానికి ఐజేయు, ఏపీయూడబ్ల్యూజే, స్వామ్నా తరఫున సానుభూతి తెలిపారు. యూనియన్ నాయకులు ఎన్ ఈశ్వరరావు, ఎంవి మల్లేశ్వర రావు, జగదీష్, చింతాడ అప్పలనాయుడు, జీవి నాగభూషణరావు, ఎన్ నాగచైతన్య, చౌదరి సత్యనారాయణ తదితరులు కూడా సంతాపం ప్రకటించారు. ఉత్తరాంధ్రతో సీతారాం ఏచూరి కి ఉద్యమ సంబంధాలు ఉన్నాయని, స్టీల్ ప్లాంట్ ఉద్యమంలో పాల్గొన్నారని సిక్కులు జలసాధన సమితి అధ్యక్షుడు దుప్పల రవీంద్రబాబు, ప్రజా న్యాయవాది బొడ్డేపల్లి మోహన్ రావు, వాయిస్ ఆఫ్ ది వాటర్ అధ్యక్షుడు పాలిసెట్టి మురళీకృష్ణ తదితరులు సంతాపం ప్రకటించారు.

పారదర్శకంగా గ్రామ, వార్డు మహిళా పోలీసులు బదిలీలు : ఎస్పీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: సాధారణ బదిలీలో భాగంగా జిల్లాలో వివిధ సచివాలయలో పనిచేస్తున్న మహిళా పోలీసులకు గురువారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా ఎస్పీ శ్రీ కెవి మహేశ్వర రెడ్డి ఐపీఎస్ బదిలీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీతో పాటుగా జిల్లా రెవెన్యూ అధికారి ఎం.అప్పారావు, గ్రామ,వార్డు సచివాలయాల నోడల్ అధికారి వి.వాసుదేవరావు కౌన్సిలింగ్ ప్రక్రియ ద్వారా మహిళ పోలీసులు బదిలీలు సజావుగా నిర్వహించారు. మొత్తానికి 238 మంది మహిళా పోలీసులు ఆన్లైన్లో బదిలీ కొరకు దరఖాస్తు చేసుకోగా 71 మందికి బదిలీలు చేయగా 149 మంది యధావిధి స్థానాల్లో కొనసాగడానికి అంగీకారం తెలపగా, 18 మంది గైరాజరయ్యారు. ఈ క్రమంలో ముందుగా మ్యూచువల్ ట్రాన్స్ఫర్, స్పౌస్ కోటా,అరోగ్య పరమైన సమస్యలు ప్రాతిపదికన ముందుగా బదిలీలు చేపట్టారు. జిల్లా వ్యాప్తంగా గ్రామ/వార్డు మహిళా పోలీసులకు నిబంధనలు అనుసరించి కౌన్సెలింగ్ ప్రక్రియ ద్వారా వారు కోరుకున్న చోటుకు పోస్టింగులు కేటాయించారు. అంతేకాక ఖాళీగా ఉన్న సచివాలయాల ఆప్షన్లను కంప్యూటర్ డిస్ప్లే నందు చూపించి అందులో ఒక దానిని ఎంపిక చేసుకోమని ఉద్యోగార్థులకు అవకాశం కల్పించారు. దీంతో ఉద్యోగార్థులు వారికి నచ్చిన చోటు కోరుకున్నారు. ఈ బదిలీల కార్యక్రమంలో పోలీసు కార్యాలయం ఆఫీస్ సూపరింటెండెంట్ కొటీశ్వరరావు, సిబ్బంది, ఐటికోర్ సిబ్బంది పాల్గొన్నారు.

కొర్లాం భూములపై ఎటువంటి అవకతవకలు జరిగినా అధికారులే బాధ్యులు

విశాలాంధ్ర-సోంపేట: సోంపేట మండలం కొర్లాం రెవెన్యూ పరిధిలో తన తండ్రి భువనేశ్వర్ ప్రసాద్ పాడి పేరున ఉన్న సుమారు 250 ఎకరాల భూమికి సంబంధించి కొంత మంది వ్యక్తులు తమ భూములుగా పేర్కొంటూ భూపత్రాలు జారీ చేయాలని కొంత మంది వ్యక్తులు చేస్తున్న అక్రమ ప్రయత్నాలను ఆయన కుమారుడు కృష్ణచంద్రపాడి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన శుక్రవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. కొర్లాం రెవెన్యూపరిధిలో సర్వే నెంబర్లు 50, 91, 95, 97, 98, 99, 100, 101, 102, 103, 104, 105, 107, 108, 109, 110 నందు సుమారు 250 ఎకరాల భూమి ఉందని వాటికి సంబంధించి 2016 జూలై 30 వరకు 1బిలో నమోదు కాబడి ఉండేదని పేర్కొన్నారు. మా కుటుంబం దూర ప్రాంతంలో ఉండడం వలన సదరు ఆస్తిని కొందరు ఆక్రమించి సాగు చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై ముఖ్య మంత్రి కార్యాలయానికి, జిల్లా కలెక్టర్కు ఫిర్యాదులు చేయడం తో గత ప్రభుత్వం నిర్వహించిన రీసర్వేలో యధావిధిగా వెబ్ల్యాండ్ లో తన పేరు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. కొత్తగా తన పేరున ఎల్పి నెంబర్లు కూడా నమోదయ్యాయని పేర్కొన్నారు. ఇటీవల సదరు ఆక్రమణదారులు తహశీల్దార్ను కలిసి భూములపై హక్కులు కల్పించాలని కోరడం సమంజసం కాదని అన్నారు. ఈ భూములకు సంబంధించి ఎటువంటి మార్పులు చేయకుండా యధాతద స్థితి కల్పించాలని లేనియెడల తర్వాత జరిగే పరిణామాలకు అధికారులే బాధ్యత వహించాలని పేర్కొంటూ సోంపేట తహశీల్దార్ అప్పలస్వామికి అలాగే పలాస ఆర్డిఓ భరత్నాయక్కు శుక్రవారం వినతిపత్రాలు ఇచ్చినట్లు కృష్ణచంద్రపాడి తెలిపారు.

పద్ధతి ప్రకారమే జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇచ్చాం

మాజీ మంత్రి డా.సీదిరి అప్పలరాజు

విశాలాంధ్ర-పలాస: పలాస నియోజకవర్గం పరిధిలో పని చేస్తున్న జర్నలిస్టులకు గత వైకాపా ప్రభుత్వ హయాంలో పద్ధతి ప్రకారమే ఇళ్ల పట్టాలు అందించడం జరిగిందని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. శుక్రవారం కాశీబుగ్గ పోలీసుస్టేషన్ వద్ద విలేకరులతో ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల కష్ట సుఖాలపై తనకు పూర్తి అవగాహన ఉందని, అందుకోసం వాళ్లకు ఒక ఆస్తి ఉండాలనే ఉద్దేశంతో ఎల్పిసి ఇళ్ల పట్టాలు ప్రభుత్వ నిబంధనలు మేరకే జర్నలిస్టులకు అందించడం జరిగిందని అన్నారు. దీని కోసం ప్రభుత్వ భూమిని గుర్తించి దానిని బాగు చేసి లే అవుట్లు వేసి జర్నలిస్టులకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఒక లే అవుట్ వేసినప్పుడు రోడ్లు, దానికి అనుగుణం ఇళ్లకు స్థలం కేటాయించాల్సిన పరిస్థితుల్లో అందరికి సమానంగా వచ్చే అవకాశం లేదని, కొంత తక్కువ ఎక్కువ ఉంటుందని దీనిని అందరు అర్థం చేసుకోవాలన్నారు. దీనిపై అప్పటి కలెక్టర్, ఆర్డీవో, తహశీల్దార్ చర్చించి వాళ్ల రిజిస్ట్రారులో జర్నలిస్టుల పేర్లు నమోదు చేసి తహశీల్దార్ సంతకం సీల్తో కూడిన పట్టాలను జర్నలిస్టులకు ఇవ్వడం జరిగిందన్నారు. వీటిని ఎవరైనా రద్దు చేస్తామంటే కక్షసాధింపు చర్యగానే భావించాలని, రద్దు చేసే అవకాశం ఎవరికి లేదని, దీనిపై జర్నలిస్టులు న్యాయస్థానాలను ఆశ్రయించినా వారి వైపే న్యాయం నిలుస్తుందన్నారు. కనిపించిన ప్రతి వారికి ఇబ్బంది పెడతామనే ఆలోచన సరైంది కాదన్నారు. ఆయనతో పాటు వైకాపా నాయకులు పాల్గొన్నారు.

కన్నవారింటికి తొలిసారి విచ్చేసిన పలాస ఎమ్మెల్యే

విశాలాంధ్ర -సోంపేట: పలాస ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత గౌతు శిరీష తొలిసారిగా తన కన్నవారు మాజీ మంత్రి గౌతు శ్యామసుందర శివాజీ ఇంటికి సోంపేటకు శుక్రవారం విచ్చేసారు. పలాస ఎమ్మెల్యేగా గెలుపొంది తొలిసారిగా ఇక్కడకు రావడంతో స్థానిక తెలుగుదేశం పార్టీ శ్రేణులు గౌతు శివాజీ ఇంటికి పెద్దఎత్తున వెళ్లి ఎమ్మెల్యే శిరీషకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు వేసి పుష్పగుచ్చాలు అందించి దుశ్శాలువలు కప్పి సత్కరించారు. స్వాతంత్ర పోరాట యోధుడు సర్దార్ గౌతు లచ్చన్న మనవరాలిగా ఆయన స్ఫూర్తితో రాజకీయ శత్రువులపై పోరాడి పలాస సాధించిన విజయం అసాధారణ విజయమని టీడీపీ నాయకులు పేర్కొన్నారు.

నేడు జాతీయ లోక్ అదాలత్

సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-టెక్కలి: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలు మేరకు మండలంలో స్థానిక కోర్టుల ఆవరణంలో శనివారం ఉదయం గం. 10.30ల నుండి జాతీయ లోక్ అదాలత్ నిర్వహించున్నట్లు ఫుల్ అడిషనల్ ఇంచార్జి సీనియర్ సివిల్ జడ్జి జె శ్రీనివాసరావు తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో రాజీకి అనుకూలమైన అన్ని క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు ఇరు పార్టీల అంగీకారంతో పరిష్కరించబడునని, ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలని, రాజీయే రాజమార్గమని, రాజీకి వీలైనన్ని ఎక్కువ కేసులును లోక్ అదాలత్ లో పరిష్కరించుకోవాలని, లోక్ అదాలత్ తీర్పు అంతిమ తీర్పు అని తెలియజేశారు. అలాగే లోక్ అదాలత్ లో సివిల్ కేసులు పరిష్కారమైతే కోర్ట ఫీజు కూడా వాపసు ఇవ్వబడునని తెలిపారు.

కలెక్టర్ కు కలిసిన విజిలెన్స్ ఎస్పీ

విశాలాంధ్ర -శ్రీకాకుళం: శుక్రవారం శ్రీకాకుళం జిల్లా విజిలెన్స్ ఎస్పి గా పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ని గౌరవ పూర్వకంగా కలిసిన పుష్పగుచ్చం విజిలెన్స్ ఎస్పి బర్ల ప్రసాద్ అందజేశారు.

కమ్యూనిస్టు ఉద్యమ ముద్దుబిడ్డ కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి ఉద్యమాలకు తీరనిలోటు

విశాలాంధ్ర -శ్రీకాకుళం టౌన్: కమ్యూనిస్టు, ప్రజాతంత్ర లౌకిక ఉద్యమాలకు తీరనిలోటని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి గోవింద రావు కార్యదర్శివర్గ సభ్యులు బి.కృష్ణమూర్తి అన్నారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో సిపిఎం పార్టీ జాతీయ కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ జరిగింది. చిత్రపటానికి పూలమాలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్క్సిజాన్ని భారతీయ పరిస్థితులకు వర్తింపచేసి విప్లవ శక్తులను కొత్త పుంతలు తొక్కించడానికి విరామ మెరుగక కృషిచేసిన వ్యక్తి కామ్రేడ్ ఏచూరి అని వారన్నారు. సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై రాజీలేని యుద్ధం చేసిన యోధుడు కామ్రేడ్ ఏచూరి అని వారు కొనియాడారు. 2011లో రెడ్డీస్ లేబరేటరీస్ కార్మికుల 100 రోజుల పోరాటం సందర్భంగా సీతారాం ఏచూరి పైడిభీమ వరం వచ్చి కార్మికుల పోరాటానికి సంఘీభావం తెలియజేశారని అన్నారు. కార్మిక కర్షక పోరాటాల మార్గదర్శి వామపక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తుల సమన్వయం రథసారథి మృతి తీరని లోటుని వారన్నారు. ఐదు దశాబ్దాలుగా ఎన్నో పోరాటాలకు ఊపిరి పోసిన వ్యక్తి ఒక శక్తి కామ్రేడ్ సీతారాం ఏచూరి అని వారు అన్నారు. 12 ఏళ్ల రాజ్యసభ సభ్యునిగా విశేష కృషి చేసిన ఆయనను ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు వరించిందని అన్నారు. రాజ్యసభ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రపతి ప్రసంగానికి సవరణలకు పట్టుబట్టి సాధించడంలో ఆయన నిబద్ధతకు, కార్యదక్షతకు నిదర్శనమని వారన్నారు. ఈ సంతాప సభలో సిపిఐ నాయకులు కొన్న శ్రీనివాస్, సిపిఎం నాయకులు కే.మోహనరావు, జి.సింహా చలం, కే.శ్రీనివాస్, విజికేమూర్తి, పి.తేజేశ్వరరావు, కే.అప్పారావు, ఎస్.భాస్కరరావు, లక్ష్మీ ,శ్రీదేవి, వెంకటరావుపాణి గ్రాహిఎం గోవర్ధనరావు,ఆదినారాయణమూర్తి, కే.సూరయ్య, యన్.వి.రమణ, పార్వతీశం, రామచంద్రరావు, ప్రకాశరావు, తదితరులు పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో బిఆర్ఏయు విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: రామకృష్ణ మిషన్, విశాఖపట్నం ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ విద్యార్థిని జామి శిరీష ప్రతిభ కనబరిచారు. వర్సిటీలో బీఈడీ (స్పెషల్) చదువుతున్న శిరీష స్వామి వివేకానంద- విశిష్టమైన భారతీయ సంస్కృతి అనే అంశంపై రాసిన వ్యాసానికి రాష్ట్ర స్థాయిలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది. విద్యార్థిని చూపిన ప్రతిభ పట్ల వర్సిటీ వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని శుక్రవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్సిటీ విద్యా విభాగం సమన్వయకర్త డాక్టర్ హనుమంతు సుబ్రమణ్యం, డాక్టర్ జే.ఎల్ సంధ్యారాణి పాల్గొన్నారు.

ఒడిస్సా ఆంధ్ర సరిహద్దుల్లో చెక్పోస్ట్ ఏర్పాటు

విశాలాంధ్ర -జలుమూరు: నియోజకవర్గ కేంద్రం పాతపట్నంలో గతంలో ఏర్పాటు చేసిన ఒడిస్సా ఆంధ్ర సరిహద్దు పాతపట్నం ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ తాత్కాలికంగా నిలివివేశారు. ప్రస్తుత జిల్లా పోలీస్ ఉన్నతాధికారి జెవ మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మళ్లీ చెక్ పోస్ట్ ని పునరుద్ధరించారు. ఒడిస్సా నుండి ఆంధ్రాకు దిగుమతులు అయ్యే వస్తువులను పోలీస్ అధికారులు పరిశీలిస్తున్నారు. శుక్రవారం పాతపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ నల్లి సాయి ఆధ్వర్యంలో సబ్ ఇన్స్పెక్టర్ లావణ్య పరిశీలన కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

కొత్త రోడ్డు వద్ద నిలిచిన భారీ వాహనాలు

- ప్రయాణికుల ఇక్కట్లు - నిన్న కొల్లివలసలో బొగ్గు లారీ
- రోడ్డు గోతుల లో కూరుకుపోయిన లారీలు...
- పట్టించుకోని పాలకులు

విశాలాంధ్ర -ఆమదాలవలస: ఆమదాలవలస శ్రీకాకుళం రహదారి మరమ్మత్తు పనులు పూర్తి కాకపోవడం తో రాక పోకలకు ఇబ్బంది ఏర్పడుతుం ది. 2018లో నిర్మాణానికి శంకుస్థాపన చేసినప్పటికీ అధికార ప్రతిపక్ష పార్టీల నేతలు వైఖరి కారణంగా పనులు నిలి చిపోయాయి. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు గోతులు చెరువులను తలపిస్తున్నా యి. మొన్న ఆదివారం 14 టైర్ల బొగులరి కొల్లివలస జంక్షన్లో రోడ్డు గోతులు కూరు కుపోవడంతో జెసిబి లు క్రేన్లు తెచ్చి పోలీ సులు మూడున్నర గంటల శ్రమించాల్సి వచ్చింది. దీంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ పంపించింది. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కూడా నిధులు మంజూరు చే యకపోవడంతో గుత్తేదారు పనులు చేయలేక పక్కకు తప్పుకుంటున్నారు. ఈ రహదారి బాగు చేయకుంటే రోజు ట్రాఫిక్ జామ్ తో ప్రయాణికులు స్థాని కులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుం ది. బొబ్బిలి రాంభద్రాపురం రహదారి మధ్యలో బ్రిడ్జి పోవడంతో రాయగడ విశాఖపట్నం భారీ వాహనాలు ఈ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగిస్తున్నాయి. దీంతో ట్రాఫిక్ జామై ఆముదాలవలస శ్రీకాకుళం ప్రయాణికులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. పాలకులు నిర్లక్ష్యం కారణంగానే ఈ దుస్థితి ఏర్పడిందని స్థానికులు వాపోతున్నారు. ప్రయాణికు లు ఇక్కట్లు దృష్టిలో ఉంచుకొని రహదా రి పనులు జిల్లా ఉన్నత అధికారి నేతృ త్వంలో నిర్వహించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.2018 నాటి ఎస్ ఎస్ ఆర్ రేట్లు ప్రస్తుతం రేట్లకు మెటీరియల్ కొనుగోలుకు తేడాలు ఉండడంతో కాంట్రా క్టు చేతులు ఎత్తేసినట్టు తెలిసింది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో ఆర్ అం డ్ బి ఇంజనీరు పనులు నిర్వహించేవా రు. నిధులు మంజూరు చేయకుండా గుత్తేదా రుపై జులుం ప్రదర్శిస్తూ పాలకులు ప్రజల వద్ద మెప్పు పొందేందుకు చూస్తున్నారే కాని, నిధులు మంజూరు కోసం ప్రభుత్వాన్ని నిలదీసిన పాపాలు పోలేదు. ఇదే పరిస్థితి కొనసాగితే పాత పాలకులకు పట్టిన గతే పడుతుందని ప్రజలు నింది స్తున్నారు. పాలకులు మీనమేషాలు లెక్కించ డంతో ఈ పరిస్థితి ఏర్పడింది. వాహనాలు రోడ్డు గోతుల్లో చిక్కుకోవ డంతో నిరంతరం ట్రాఫిక్కు అంతరాయం కలుగుతుంది. ఏది ఏమైనప్పటికీ జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టవలసి ఉంది.

విశాలాంధ్ర
పేజీ : 2
శ్రీకాకుళం
శనివారం 14, సెప్టెంబరు 2024

వినాయకుని సన్నిధిలో పాఠశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు

విశాలాంధ్ర-జలుమూరు: వినాయక నవరాత్రులు ఉత్సవాల్లో భాగంగా జలుమూరు మండలం టి లింగాలపాడు గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం మధ్యాహ్నం క్విజ్ పోటీ నిర్వహించారు అదే గ్రామానికి చెందిన విద్యావేత్త వాన వామన మూర్తి ఆధ్వర్యంలో వీటిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఇప్పిలి సింహాచలం జుత్తాడ లక్ష్మీ నరసింహ శాస్త్రి పలు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

చేసే పనిలో మక్కువ ఉంటే అంతా సుందరమే

- సింగుపురం ఆయుర్వేద వైద్యశాలకు ఏన్ఏబీహెచ్ గుర్తింపు
- అందుబాటులోకి పంచకర్మ వైద్యం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: చేసే పని పట్ల మక్కువ ఉంటే అంతా సుందరంగానే ఉంటుందని స్థానిక సింగుపురం ఆయుర్వేద వైద్యశాల వైద్యాధికారి డాక్టరు టి. మహంతి నిరూపించారు. పూర్తిగా శిథిలావస్థలో ఉన్న హాస్పిటల్ కు ఆమె విధులు నిర్వర్తించడానికి రాగానే ఆమె హృదయం ద్రవించింది. మనం పని చేసే స్థలమే దేవాలయమని భావించిన ఆమె ఆసుపత్రి సుందరీకరణ కు నడుము బిగించారు. ఇదే క్రమంలో శ్రీకాకుళం గ్రామీణ మండలంలోని సింగుపురం గ్రామంలో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలకు విశేష గుర్తింపు లభించింది. రోగులకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఆసుపత్రి పరిసరాలు, వైద్యసదుపాయాల కల్పన తదితర వాటిని అందించడంలో సంతృప్తి చెందడంతో జాతీయ స్థాయిలో ఆసుపత్రులకు ఇచ్చే గుర్తింపులో ఈ వైద్యశాలకు చోటు దక్కింది. దీంతో మరిన్ని వైద్య సౌకర్యాలు అందనున్నాయి. సింగుపురం ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాలకు ప్రతిష్టాత్మక నేషనల్ అక్రిడేషన్ బోర్డు ఫర్ హాస్పిటల్స్ అండ్ హెల్త్కేర్ ప్రొవైడర్స్ (ఎన్ఏబీహెచ్) గుర్తింపు లభించింది. దీంతో ఇక్కడ వైద్య సౌకర్యాలు మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయి. గత రెండేళ్లతో పోల్చితే ఇక్కడ వైద్యశాలలో చికిత్సకు వస్తున్న రోగుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. రోగుల్లో విశ్వాసం పెంచేలా సేవలు అందుతుండడంతో ప్రతీ రోజు రోగులు వస్తూనే ఉంటారు. ఈ గుర్తింపు రావడంతో ఇక్కడకు వచ్చే రోగులకు మరింత నాణ్యమైన వైద్యం అందడంతో పాటు, వారికి అందించే సేవలు కూడా పెరగనున్నాయి. రోగి సంతృప్తిని కూడా అంచనా వేస్తారు. ఆసుపత్రిలో అందించే సేవల్లో కూడా మరింత విశ్వాసం పొందేలా ఉంటుంది.

మూడున్నర లక్షలతో ఆధునికీకరణ పనులు రాష్ట్ర వ్యాప్తంగా 126 ఆయుర్వేద వైద్యశాలలు ఎన్ఏబీహెచ్ కు వెళ్లగా 66 వైద్యశాలలకు మాత్రమే ఈ గుర్తింపు లభించింది. దీంట్లో సింగుపురం ఆయుర్వేద వైద్యశాల ఒకటి. మూడున్నర లక్షలతో పాటు ఇంకా అవసరమైన నిధులు స్వంతంగా సమకూర్చి ఈ ఆసుపత్రిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఒకప్పుడు ఇక్కడ వైద్యశాలను చూస్తే భయపడే విధంగా ఉండగా నేడు ఆహ్లాదకరంగా మారింది. ఔషధ మొక్కలను నాటి అక్కడకు వచ్చే రోగులకు వాటి వల్ల ఉపయోగాలను కూడా వివరిస్తారు. అదేవిధంగా సమీపంలోని ఉన్న ఎంపీపీ పాఠశాలను దత్తత తీసుకున్నారు. ఇక్కడ చదువుతున్న 4, 5 తరగతుల విద్యార్థులకు ప్రతీ రోజు ఇంటి నుంచి తేనెను తీసుకువచ్చిన విద్యార్థులకు సరస్వతి చూర్ణం ఇచ్చి ధన్వంతరీ ఛాంటింగ్ తో వాటిని స్వీకరించేలా పర్యవేక్షిస్తారు. అదేవిధంగా విద్యార్థులతో భ్రమరీ యోగా కూడా చేయిస్తున్నారు. రోగులకు కూడా ప్రతీ రోజు కొద్దిసేపు యోగా కూడా చేయిస్తారు.

ఇక్కడ వైద్యశాలకు పంచకర్మ కూడా మంజూరైంది. అయితే స్థల సమస్య కారణంగా దానిని అమర్చలేకపోతున్నారు. స్థలాన్ని కేటాయిస్తే పంచకర్మ అందుబాటులోనికి వస్తుంది. దీంతో మరింత మెరుగైన వైద్యం రోగులకు అందుతుంది. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ దృష్టికి కూడా తీసుకువెళ్లారు. ప్రస్తుతం ఉన్న వైద్యశాల ముందు ఉన్న వినియోగంలో లేని భవనం గాని దీనికి కేటాయిస్తే దాంట్లో పంచకర్మ యూనిట్ ఏర్పాటయితే ఈ ప్రాంత రోగులకు మెరుగైన ఆయుర్వేద వైద్యం అందుతుంది. ఇది రావడం వల్ల ప్రస్తుతం ఉన్న సిబ్బందికి అదనంగా మరో నలుగురు పెరుగుతారు. మరింత మంది రోగులకు సేవలు అందించినట్లువుతుంది.

రోగులకు మెరుగైన వైద్యం : డా మహతి, ఆయుర్వేద వైద్యాధికారి, సింగుపురం

రోగులకు ఇప్పటికే మెరుగైన వైద్యాన్ని అందిస్తున్నాం. ఎన్ఏబీహెచ్ రావడం వల్ల సిబ్బంది పెరుగుతారు. అదేవిధంగా రోగులకు ఇచ్చే మందులు కూడా మరింత ఎక్కువ వస్తాయి. పంచకర్మ వస్తే ఆయిల్ ఎంత కావాలంటే అంత వస్తుంది. అయితే పంచకర్మకు స్థలం అవసరం. ఆసుపత్రి వద్ద ఉంటేనే పర్యవేక్షించేందుకు వీలు ఉంటుంది. ఎక్కడో కేటాయిస్తే అంతగా ఉపయోగం ఉండదు. ఇప్పటికే దీనికి సంబంధించి ఎమ్మెల్యే గొండు శంకర్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.

రవీంద్రభారతిలో ఘనంగా పేరెంట్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-నరసన్నపేట : స్థానిక రవీంద్ర భారతి స్కూల్‌లో శుక్రవారం గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రిన్సిపాల్, ధర్మాన వాసుదేవరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో సుమారు 150మంది తాతయ్య, అమ్మమ్మ, నాన్నమ్మలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ యాజమాన్యం అడిగిన ప్రశ్నలకు సమాధానంగా మీకు ఎక్కువగా ఎవరు ముద్దుగా చూసుకుంటారని ప్రశ్నించగా, తాతయ్య అని ఎక్కువ మంది చిన్నారులు సమాధానం చెప్పారు. మనవళ్ళు, మనవరాళ్ళు చేసిన తప్పులను ఎక్కువగా తాతయ్యలే సరిదిద్దుతుంటారని తెలిపారు. తాతలు మా కథకులు, వ్యక్తిగత గేమ్ సెంటర్, ఇష్టమైన కుక్, మర్యాదపూర్వక ఉపాధ్యాయులు, బేషరతు ప్రేమ సమూహం తదితర అనేక పాత్రలు వుంటాయని తెలిపారు. మనవాళ్ళకి వారే హీరోలు, వారి కష్టాలు గురించిన కథలు జీవితాంతం యువ మనస్సులకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తాయని అన్నారు. చిన్నారుల కలలు, ఊహలు అభివృద్ధి చేయటంలో తాతామామలు సహాయం చేస్తారని, చిన్నారులకు భావోద్వేగ, సామాజిక భద్రతా అవసరాలకు పూర్తి మద్దతు ఇవ్వటం వలన వారు పోషకులుగా వుంటారని తెలిపారు. అనంతరం చిన్నారులతో వయస్సును మరిచి తాతలు, అమ్మమ్మలు, నాన్నమ్మలు చేసిన నృత్యాలు, ఆటపాటలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- ఎస్విఆర్కె జూనియర్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే.

విశాలాంధ్ర-టెక్కలి: విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని రిటైర్డ్ ఉపాధ్యాయుడు చింతాడ పార్వతీశం అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలో స్థానిక ఎస్వీఆర్కే జూనియర్ కళాశాలలో చేరిన ప్రథమ సంవత్సర విద్యార్థులకు ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఫ్రెషర్స్ డే నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతాడ పార్వతీశం, ఎస్ వి ఎస్ స్కూల్ ఆముదాలవలస పేడాడ ప్రతాప్, విశ్వజ్యోతి డిగ్రీ కళాశాల పినకాన జోగారావు పాల్గొన్నారు. కరస్పాండెంట్ ఉమామహేశ్వరరావు అధ్యక్షత వ్యవహరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత శిఖరాలను సాధించాలని అన్నారు. ప్రతి ఒక్కరికి ఇంటర్మీడియట్ విద్యా చాలా ముఖ్యమైనదని విద్యార్థులు కష్టపడి చదివి, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని అన్నారు. అనంతరం విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మెట్ట మోహన్ రావు, డైరెక్టర్ కె శ్రీనివాసరావు, మధుబాబు, ఎం రమేష్, పాపారావు, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అన్నం పరబ్రహ్మ స్వరూపం

- ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని కుశాలపురం గ్రామంలో నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద శుక్రవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో సూర శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక భావనతో మానసిక శక్తి సిద్ధించడంతో పాటు సేవా దృక్పథం అలబడుతుందన్నారు. వినాయక చవితి నవరాత్రులు ప్రతి ఒక్కరూ భక్తులతో జరుపుకుంటూ లోక రక్షణ కోసం పూజలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించాలని ఆకాంక్షించారు. ఆ గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో కలకాలం వర్ధిల్లాలని కోరుకున్నారు. గ్రామాల్లోని యువత కలిసికట్టుగా ఉంటూ నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. అన్నం పరబ్రహ్మ స్వరూపమని, అన్నదానం చేయడం ద్వారా ఆకలి తీర్చుకున్న భక్తులు ఎంతో సంతృప్తి చెందుతారని తెలిపారు. అందుకే గత కొన్నేళ్లుగా ఎచ్చెర్ల, శ్రీకాకుళం నగరంలోని అనేక ప్రాంతాల్లో

అన్నదాన కార్యక్రమాలను నిర్వహించడం తనకు ఆనవాయితీగా వస్తుందని చెప్పారు. హిందూ ధర్మంలో ఆకలితో ఉన్న జీవికి ఆహారం ఇవ్వడం కంటే మంచి పూజ లేదని భావిస్తారని చెప్పారు. ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 3000 మంది గ్రామస్తులు పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

101 కేజీ లడ్డు ప్రసాదాన్ని ఇచ్చిన లింగమూర్తి

విశాలాంధ్ర-జలుమూరు: ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీముఖలింగం బజార్ వీధిలో ఉన్న గణపతి స్వామికి అదే గ్రామానికి చెందిన తర్ర లింగమూర్తి 101 కేజీల లడ్డును ప్రసాదంగా అందజేశారు. ఆయనకు గ్రామస్తులు కమిటీ సభ్యులు అభినందించారు. దైవ కార్యక్రమాలపై ఇటువంటి భక్తి శ్రద్ధ కలవడం ఎంతో ఆనందదాయకమని కమిటీ సభ్యులు ప్రకటించారు.

డిసెవెన్ ఆధ్వర్యంలో భారీ అన్న సమారాధన

విశాలాంధ్ర-ఆమదాలవలస: పట్టణంలోని మార్నింగ్ వారి వీధిలో డి సెవెన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం భవిత స్కూల్ ఆవరణలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. సుమారు 3000 మంది భక్తులు ప్రసాదం స్వీకరించారు. శనివారం వినాయక నిమజ్జనం నిర్వహించ నున్నట్లు డి సెవెన్ కమిటీ సభ్యులు తెలిపారు.

జిల్లేడు ద్రావణంతో పొటాష్ ప్రయోజనాలు

విశాలాంధ్ర-సోంపేట: రైతులు వరి చేనుకు ఉపయోగించే పొటాష్ ఎరువు బదులుగా ప్రకృతి పద్ధతిలో జిల్లేడు ఆకులతో తయారు చేసే ద్రావణం సమానమైన ప్రయోజనం కలిగిస్తుందని సోంపేట డివిజన్ నేచురల్ ఫార్మింగ్ మాస్టర్ ట్రైనర్ పి.సంజీవరావు పేర్కొన్నారు. ఆరోగ్యవంతం కాని పొటాష్ ఎరువు బస్తా 1800 రూపాయలు ఉందని దానికి బదులుగా రూపాయి ఖర్చు లేకుండా జీరో బడ్జెట్‌తో జిల్లేడు ద్రావణం తయారు చేసి వరి పంటకు చల్లడం ద్వారా మంచి ఫలితాలు లభిస్తాయని పేర్కొన్నారు. ఈ మేరకు ఈ మండలం జీడిపుట్టుగ, బారువ గ్రామాల్లో మహిళా రైతులకు జిల్లేడు ద్రావణంపై శిక్షణ ఇచ్చారు. 200 లీటర్ల నీటిలో 20 కేజీల జిల్లేడు ఆకులు, పది లీటర్ల గోమూత్రం మూడు రోజులు మురగపెట్టి ఏడు రోజుల లోపల పంటకు ఉపయోగించాలని సూచించారు. మురగపెట్టిన 5 లీటర్ల ద్రావణాన్ని వంద లీటర్ల నీటిలో కలిపి పంటకు పిచికారి చేయాలని సూచించారు. ప్రకృతి పద్ధతిలో వ్యవసాయం పంటకు, సమాజానికి, భూమికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్‌చార్జ్ కుమారి తదితరులు పాల్గొన్నారు.

పంచాయితీ గ్రామాల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ గ్రామాలపై మండల స్థాయి అధికారులు దృష్టి పెట్టాలని ఎన్.ఐ.ఆర్.డి మండల పరిశీలకులు, కె.నాగరాజు అన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయన పలు శాఖలకు చెందిన అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ కార్యక్రమం క్రింద కేంద్ర ప్రభుత్వం అన్ని గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి గత సంవత్సరం కొన్ని లక్షల రూపాయలు నిధులు వెచ్చించి, ఈ కార్యక్రమాన్ని రూపొందించిందన్నారు. భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాల్లో వున్న ప్రజలకు, పిల్లలకు ముఖ్యంగా త్రాగునీరు, ఆరోగ్యం, విద్య సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే గ్రామాల్లో వున్న సమస్యలను కూడా సేకరించి, వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో, బి.మధుసూధనరావు, ఎంఈవో, ఉప్పాడ శాంతారావు, వ్యవసాయశాఖ ఏవో, కె.సునీత, ఉపాధిహామీ ఏపివో, యుగంధర్, గృహనిర్మాణ శాఖ ఏఈ, శంకరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ, ఉదయ్‌భాస్కర్, ఈవోఆర్‌డి. రామకృష్ణ, ఉర్లాం పిహెచ్‌సి వైద్యాధికారి, డా.సుజాత, ఎన్ఐఆర్‌డి రిసోర్స్ పర్సన్, లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

శ్రీ గంగాధర సేవా సంఘం (డోకులపాడు) భిలాయి నూతన కార్యవర్గం

విశాలాంధ్ర-పలాస : చత్తీస్ ఘడ్ భిలాయి లో శ్రీ గంగాధర సేవా సంఘం (డోకులపాడు) నూతన కార్యవర్గమును శుక్రవారం బృందానగర్, క్యాంప్-1, సంఘ భవన్ లో నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మద్దు పాపారావు, ప్రధాన కార్యదర్శి వడ్డి అప్పారావు, కోశాధికారి పుక్కళ్ళ కామేశ్వరరావు, ఉపాధ్యక్షుడు పప్పు ఎర్రన్న, సంయుక్త ప్రధాన కార్యదర్శి మద్దు ఆదినారాయణ, సంయుక్త కార్యదర్శి వడ్డి కామేశ్వరరావు, ఉప కోశాధికారి అంబటి కృష్ణ లు ఎన్నిక అయ్యారు. వారితో ఎన్నికల అధికారి కర్రి ఉమా శంకర్ రావు ప్రమాణ స్వీకారం చేయించి ప్రమాణ పత్రాన్ని అందజేశారు. ఎన్నికైన సభ్యులకు అభినందిస్తూ ఐక్యత భావంతో సంఘ సేవా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఎన్నికైన కార్యవర్గమును సహాయ ఎన్నికల అధికారి తండెలు బబ్లు, మద్దు అప్పారావు, మైలాపల్లి ఈశ్వరరావు, కోనేరు పాపారావులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘ మాజీ పెద్దలు వడ్డి సూర్యనారాయణ, కొవిరి రామకృష్ణ, గండుపల్లి మాధవరావు, లండ కాళిదాస్, కొవిరి రాజు, ఎస్.పురుషోత్తం, మద్దు తోటరావులు పాల్గొన్నారు.

పలాస జర్నలిస్టుల ఇళ్ల స్థలాలపై లొల్లి..

ఇళ్ల స్థలాల పట్టాల రద్దుకై యత్నం..!

విశాలాంధ్ర-పలాస : పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష నియోజకవర్గంలోని ప్రత్యర్థి రాజకీయ శక్తుల పైన, నియోజకవర్గ అభివృద్ధి ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా పత్రికా యాజమాన్యల నుంచి ఎటువంటి జీతాలు లేకుండా పనిచేస్తున్న జర్నలిస్టుల పై కన్నెర్ర చేస్తుండం పట్ల అన్ని రాజకీయ పార్టీల్లోనూ, ప్రజా సంఘాల్లోనూ మేధావులోనూ తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఆర్థికంగా ఇబ్బందులు పడుతూ కుటుంబాలను పోషించుకోలేని దుస్థితిలో ఉన్న జర్నలిస్టు కుటుంబాలు ఇక్కడ వందలాది మంది ఉన్నారు. జీతాలు లేని వృత్తిని వదులుకోలేక సమాజం కోసం ఆలోచించి ప్రజా సమస్యల ధ్యేయంగా ప్రజల పక్షాన పని చేస్తూ సిద్ధాంతాలకు కట్టుబడిన జర్నలిస్టులపై పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తన అనుచర గణంలోని కొంతమంది చెప్పిన చాడీలు విని జర్నలిస్టులపై కక్ష సాధించే విధంగా పత్రిక సమావేశాలు నిర్వహించడం, అధికారులను ఆదేశించడం పట్ల తన పాలన రాహిత్యానికి అర్థం పడుతుందన్న విమర్శలు వినవస్తున్నాయి. ఆమె తండ్రి మాజీ మంత్రి గౌతు శివాజీ ఆయన రాజకీయ చరిత్రలో జర్నలిస్టులతో చనువుగా ఉండేవారు. జర్నలిస్టులపై ఏనాడు కక్ష గట్టే చర్యలు లేవు. సమాజంలోని జర్నలిస్టుల ఆర్థిక జీవన పరిస్థితులను తెలుసుకొని జర్నలిస్టులకు అన్ని రకాలుగా ఆదుకునేవారు. తాత సర్దార్ గౌతు లచ్చన్న, తండ్రి గౌతు శివాజీ రాజకీయ అడుగుజాడల్లో నడుస్తున్నానని చెబుతున్న ఎమ్మెల్యే గౌతు శిరీష అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ కుటుంబ సభ్యుల తిండి కోసం అహర్నిశలు శ్రమిస్తూ సంచార జీవనం గడుపుతున్న జర్నలిస్టులకు నివసించేందుకు గూడు లేకుండా చేయడానికి ఆమె ఉపక్రమించడం పట్ల జర్నలిస్ట్ సంఘాలు మండిపడుతున్నాయి. ఎమ్మెల్యే గౌతు శిరీష వ్యవహరిస్తున్న తీరు మారకపోతే జిల్లా రాష్ట్రస్థాయిలో జర్నలిస్టులు ఉద్యమానికి సన్నద్ధం అవుతున్నారు. ఈ విషయంలో ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు డి. పురందేశ్వరికి జర్నలిస్ట్ సంఘాలు వినతిపత్రం అందించడానికి సన్నద్ధం అవుతున్నాయి. గత వైసిపి ప్రభుత్వం పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి తనకు వ్యతిరేకించే పత్రికలపై కక్షగట్టి జర్నలిస్టులకు రాష్ట్ర వ్యాప్తంగా అక్రిడేషన్లు, ఉచిత బస్సు పాసులు 80 శాతం వరకు కుదించారు. జర్నలిస్టులకు ప్రభుత్వం పరంగా ఉచితంగా ఇళ్ల స్థలాలు మంజూరు చేయకుండా మాజీ ముఖ్యమంత్రి జర్నలిస్టులకు మోసం చేశారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం హయాంలో జర్నలిస్టులకు న్యాయం జరుగుతుందని, జర్నలిస్టులకు సౌకర్యాలు కల్పిస్తారన్న ఆశతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వైపు చూస్తున్నారు. ఈ నేపథ్యంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష కటిక పేదరికంతో మగ్గుతున్న నియోజకవర్గంలోని జర్నలిస్టుల కుటుంబాలపై సానుభూతి చూపకుండా వారు సమాజంలో జీవనం సాగించేందుకు వీలు లేకుండా గూడు సౌకర్యం లేకుండా కన్నెర్ర చేస్తుండడం ఆమె పాలన తీరు పట్ల చర్చ జరుగుతోంది.2009 లో పలాస నియోజవర్గం ఏర్పడిన తర్వాత నియోజకవర్గం పరిధి లో ప్రభుత్వ భూములు, కొండలు కబ్జాలు జరిగాయి. జీడిమెండు అటవీ శాఖకు చెందిన భూములు 300 ఎకరాలు,సముద్ర తీర అటవీ శాఖకు చెందిన వేలాది ఎకరాలు, ప్రభుత్వ చెరువులు, సాగు నీటి కాలువలు కబ్జా కు గురైయ్యాయి. కబ్జాదారులు రెవెన్యూ శాఖ ద్వారా పట్టాలు కూడా పై భూములపై పొందారు. పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో వందల కోట్లు విలువచేసే ప్రభుత్వ భూములు కొండలు, కబ్జాల గురయ్యాయి. మందస గిరిజన అభివృద్ధి సంస్థకు, పట్టు పరిశ్రమ శాఖకు చెందిన సుమారు 25 ఎకరాలు, మందస సంస్థానం రాజులకు చెందిన 20 ఎకరాల కొండలు కూడా కబ్జాలకు గురయ్యాయి. మందసలోని గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు చెందిన ఆట స్థలంలో ఇళ్ల స్థలాల పట్టాలు ధనవంతులు పొందారు. కోట్లాది రూపాయలు చేసే స్థలం ఇది. మందస మండలం బాలిగం పంచాయతీ పరిధి రైల్వే స్టేషన్(మందస) కు వెళ్లే రహదారి పక్కన 10 ఎకరాలు విస్తీర్ణం గల అప్పయ్య చెరువు ప్రభుత్వ సాగునీటి వనరు పూర్తిగా కబ్జా గురైంది. దీని విలువ 100 కోట్ల రూపాయలు పైగా ఉంటుంది. మందస మండలంలో ప్రభుత్వ నిషేధిత భూములు రిజిస్ట్రేషన్ అవుతున్నాయి. నిబంధనలకు భిన్నంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ కొనుగోలు చేసిన ఈ గిరిజన బాలు రాసిన పాఠశాలకు చెందిన ఆట స్థలంలో ఇళ్ల స్థలాలకే పట్టాలు మంజూరు చేయడం ఏమిటి..? దీనిపై దృష్టి ఎవరు సారిస్తారు.ఇటువంటి అంశాలపై ఎమ్మెల్యే గౌతు శిరీష దృష్టి సారించకుండా జర్నలిస్టు బతుకులను ఛిద్రం చేసే విధంగా సమాజంలో జీవనం సాగించకుండా జర్నలిస్టులను అణచివేసే విధంగా చర్యలు చేపట్టడం సీనియర్ జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వైసీపీ పాలనలో మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జర్నలిస్టులపై కక్ష గట్టి వారికి సౌకర్యాలు కల్పించకుండా అణగదొక్కిన పలాసలో మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పలాస కు చెందిన 46 మంది జర్నలిస్టులకు న్యాయం చేసే విధంగా ఇళ్ల పట్టాలు రెవెన్యూ శాఖ ద్వారా మంజూరు చేయించారు. ఆ స్థలంలో పెద్దపెద్ద గోతులు ఉండడంతో జర్నలిస్టులంతా చందాలు వేసుకుని వాటిని కప్పి సీనియర్ జర్నలిస్టులు ఆరుగురికి 90 చదరపు గజాలు, మిగిలిన 45 మంది జర్నలిస్టులకు 70 చదరపు గజాల స్థలాలను అందజేశారు. ఈలోగా ఎన్నికల రావడం పలాస ఎమ్మెల్యేగా గౌతు శిరీష విజయం సాధించడం జరిగిపోయింది. అయితే మాజీ మంత్రి డాక్టర్ సీదిరి తెలుగుదేశం పార్టీకి ముద్ర పడిన ఆరుగురు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయలేదని నెపంతో మొత్తం ఇళ్ల స్థలాలను రద్దుచేసి, అర్హులైన జర్నలిస్టులకు రాష్ట్ర మంత్రి అచెంనాయుడు ద్వారా ఆరు నెలల్లోగా అందజేస్తామని ఎమ్మెల్యే శిరీష స్పష్టం చేశారు. గతంలో మంత్రి అందజేసిన పట్టాల్లో అనేక అవకతవకలు జరిగాయని, వైసిపి కి చెందిన సోషల్ మీడియా సభ్యులకు కూడా ఇళ్ల స్థలాలు పట్టాలు మంజూరు చేశారనే విషయం తన దృష్టికి వచ్చిందని అందుకే ఆ పట్టాలను రద్దు చేసేందుకు దృష్టి సారించినట్లు తెలిపారు. పంపిణీ చేసిన పట్టాలను రద్దు చేయాలని ఎమ్మెల్యే శిరీష రెవెన్యూ శాఖపై ఒత్తిడి తెస్తున్నట్లు విని జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది రెవెన్యూ శాఖకు చెందిన ఉద్యోగులు ఈ వ్యవహారంలో వెనకాటంలో పడి భయాందోళన చెందుతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా పనిచేస్తూ ఏ ప్రభుత్వం వస్తే ఆ ప్రభుత్వానికి అనుకూలంగా పనిచేయడం ఇక్కడ ఆనవాయితీగా మారింది. ఎమ్మెల్యే గౌతు శిరీష ఉద్యోగులపై ఒత్తిడి చేస్తుండటంతో రెవెన్యూ ఉద్యోగులు తలలు పట్టుకుంటున్నారు. నిరుపేదలైన జర్నలిస్టులు ప్రభుత్వపరంగా ఇళ్ల స్థలాలు పట్టాలు పొందితే వాటిని రద్దు చేసి వాటి స్థానంలో కొత్తగా తిరిగి పట్టాలు అందజేస్తామని ప్రకటించడం విడ్డూరంగా ఉందని, పేదల పక్షాన నిలబడి పని చేయవలసిన ఎమ్మెల్యే పేదల పట్ల కన్నెర్ర చేయడం వచ్చారకరమని ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) ప్రతిపాదిత జాతీయ కౌన్సిల్ సభ్యులు డి మహారణ ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు అన్యాయం జరిగితే న్యాయపరంగా పోరాడుతామని ఆయన హెచ్చరించారు.

కిడ్నీ పరిశోధన కేంద్రంలో అరుదైన శస్త్ర చికిత్స

జీర్ణాశయంలో గల ఐదు కిలోల కణితి తొలగింపు

విశాలాంధ్ర- పలాస : వజ్రపుకొత్తూరు మండలం గరుడ భద్ర గ్రామానికి చెందిన యండమూరి నరసమ్మ (58)కు అరుదైన శస్త్ర చికిత్స చేసి జీర్ణాశయంలో గల ఐదు కిలోల కణితిని వైద్యులు తొలగించారు. నరసమ్మ గత కొద్దిరోజులుగా జీర్ణాశయంలో నొప్పి ఉందని బుధవారం పలాసలో గల 200 పడకల ఆసుపత్రి మరియు కిడ్నీ పరిశోధన కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వైద్య నిపుణులు డాక్టర్ కణితి సాహితీ రోగికి జీర్ణాశయం స్కానింగ్ చేయడంతో లోపల కణితి ఉందని గుర్తించారు. మత్తు వైద్య నిపుణులు డాక్టర్ తృప్తి సహకారంతో రోగి నరసమ్మకు శస్త్ర చికిత్స చేసి సుమారు ఐదు కిలోల కణితిని జీర్ణాశయం నుంచి తొలగించారు. నరసమ్మ ఆరోగ్యం నిలకడగా ఉందని, కోలుకుంటున్నాదని వైద్యులు తెలిపారు. ఒక రూపాయి కూడా ఖర్చు లేకుండా ఆరోగ్యశ్రీ ద్వారా అరుదైన శస్త్ర చికిత్స జరిగిందని, ఈ ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ అల్లు పద్మజ, డాక్టర్ కూన మోహనబాబు కోరారు.

రాజుల చెరువులో వ్యర్థాలను తొలగించిన ఈవో

విశాలాంధ్రకు స్పందన

విశాలాంధ్ర-నరసన్నపేట: పట్టణ నడిబొడ్డున రాజుల చెరువులో మేజర్ పంచాయితీ ఈవో, పి.ద్రాక్షాయిణి శుక్రవారం వ్యర్థాలను తొలగించారు. వ్యర్థ పధార్థాలతో దర్శనమిస్తున్న రాజుల చెరువు అనే శీర్షికతో శుక్రవారం విశాలాంధ్రలో వచ్చిన కథనానికి స్పందించిన ఈవో, ద్రాక్షాయిణి, పారిశుద్ధ్య కార్మికులతో చెరువులో వున్న కాయగూరలు వ్యర్థాలు, ఖాళీ కొబ్బరి బొండాలను తొలగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కూరగాయల వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేసి, ప్రతీ దుకాణం వద్ద ఒక డస్ట్‌బిన్ ఏర్పాటు చేయాలని చెప్పామని అన్నారు. దీనివలన కూరగాయల వ్యర్థాలు చెరువులో వేయకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

విద్యార్థులు భారతదేశ అభివృద్ధికి బాధ్యత తీసుకోవాలి

డి.ఆర్.డి.వో శాస్త్రవేత్త, లయన్, గోపికృష్ణ

విశాలాంధ్ర-నరసన్నపేట: విద్యార్థులు చదువుతో పాటు భారతదేశ అభివృద్ధికి బాధ్యత తీసుకోవాలని డి.ఆర్.డి.వో శాస్త్రవేత్త, బెంగుళూర్ లయన్ క్లబ్ బెంగుళూర్ ఎయిరోసిటీ సభ్యులైన గోపికృష్ణ అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నరసన్నపేట లయన్స్ క్లబ్ మిలీనియం అధ్యక్షులు, రమణ సాహు ఆధ్వర్యంలో మోటివేషన్, వ్యక్తిత్వ వికాసం, విద్యార్థి బాధ్యతలు, దేశం, వ్యవస్థ తదితర అంశాలపై విద్యార్థులకు చైతన్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ జిల్లా రీజియన్ ఛైర్మన్, వి.వి.రంగనాధ్, జోన్ ఛైర్మన్, రోణంకి హేమాచలం, రీజియన్ సెక్రటరీ, ఎస్.సాయిశ్రీనివాస్ శర్మ, నరసన్నపేట లయన్స్ క్లబ్ సెక్రటరీ, కె.సాయిరాం, కళాశాల ప్రిన్సిపాల్, సత్యన్నారాయణ, లెక్చరర్స్, ఆనందరావు, శ్రీహరి, కళాశాల విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

విశాలాంధ్ర-నరసన్నపేట: స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ అండర్-14,17,19 విభాగాల్లో మొత్తం ఏడు మంది ఎంపికైనారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పైడి వెంకటరావు తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుతో మాట్లాడుతూ ఈనెల 13వ తేదీన శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల మైదానంలో నిర్వహించిన స్కూల్ గేమ్స్ ఫుట్ బాల్ విభాగంలో విద్యార్థులు ఈ అర్హత సంపాదించారని అన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, పాఠశాల కమిటీ అభినందనలు తెలియచేశారు.

జీడిరైతుల కోసం ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : జిల్లాలోఉన్న జీడిరైతులకోసం, జీడిఉత్పత్తులు కొనసాగిస్తున్న వారికోసం జీడిమొక్కలు పంపిణీ చేసేందుకు, సంతబొమ్మాళి మండలము జీడి ఉత్పత్తిదారుల సంఘం ఆర్థిక సహాయాన్ని అందజేసింది. ఈమేరకు ఈమొత్తాన్ని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో చల్లా జగ్గారావు, మెండ అప్పారావు, కూచెట్టి కాంతారావు, రైతులు ఉన్నారు.

జపాన్లో నర్సు ఉద్యోగాల కోసం శిక్షణ

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఏపీఎస్ఎస్ సీ, నావిస్ హెస్ఆర్ ఆధ్వర్యంలో ఏఎన్ఎం / జీఎన్ఎం/బీఎస్సీ నర్సింగ్ చదివిన వారికి జపనీస్ భాష ఎన్ 5. ఎన్ 5, ఎన్ 3 స్థాయిల్లో నేర్పించి వారికి జపాన్లో నర్సులుగా ఉద్యోగావకాశాలు కల్పిస్తామని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పీబీ సాయిశ్రీనివాస్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. 20-32 ఏళ్ల లోపు వయసు కలిగి, జపాన్లో పనిచేసేందుకు ఆసక్తి కలిగి ఉండాలన్నారు. బెంగుళూర్లోని నావిష్ హెచ్ఎర్లో 6 నెలల శిక్షణ ఉంటుందన్నారు. మొత్తం శిక్షణ ఫీజు రూ.3.5 లక్షలు కాగా, పాక్షిక రుసుం 50 వేలు అని చెప్పారు. పాక్షిక రుసుంలో ఏపీఎస్ఎస్ఈసీ రూ.25 వేలు చెల్లిస్తుందని, మిగిలిన 25 వేలను అభ్యర్థి చెల్లించాలన్నారు. అలాగే రూ.3 లక్షల శిక్షణా ఫీజు చెల్లింపునకు సంస్థ బ్యాంకు రుణం సదుపాయం కల్పిస్తుందన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత జపాన్లో ఉద్యోగాల కల్పనకు ఏపీఎస్ఎస్ఈసీ నావిస్ హెచ్ఎర్ సంస్థ పర్యవేక్షిస్తుందని తెలిపారు. ఉద్యోగాలు పొందిన వారికి నెలకు 1,10,000 నుంచి 1,40,000 వరకు జీతం ఉంటుందని చెప్పారు. మరిన్ని వివరాల కోసం ఫోన్ నెంబర్లు 9988858335. 7780167645కు సంప్రదించాలన్నారు.

గురుకుల విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలు

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: పొన్నాడ పీహెచ్సీ పరధిలోని దుప్పలవలసలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల / కళాశాలలో విద్యార లకు హెల్త్ అసిస్టెంట్ ఇప్పిలి చిట్టిబాబు శుక్రవారం ఆరోగ్య తనిఖీ చేశారు. కాచి చల్చార్చిన నీటిని తాగాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి. బుచ్చిరాజు, విద్యార్థుల ఆరోగ్య పర్యవేక్షకుడు ఆర్.సురేంద్ర, ఆశ కార్యకర్త ల కాంతం పాల్గొన్నారు.

నౌపడ ఎస్సైగా నారాయణరావు

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈమండలం నౌపడ పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గా,జి.నారాయణరావు శుక్రవారం బాధ్యతలు తీసుకున్నారు. సబ్ ఇన్స్పెక్టర్ బాధ్యతలు తీసుకున్న నారాయణరావుకు నౌపడపోలీస్ స్టేషన్ సిబ్బందిఘనంగా స్వాగతంపలికారు.

కోడూరు వెలంగ మాత ఉత్సవాలకు భారీ బందోబస్తు : బొబ్బిలి సిఐ

విశాలాంధ్ర-బాడంగి : మండలం కోడూరు వేరంగ మాత ఉత్సవాలకు భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని బొబ్బిలి రూరల్ సిఐ నాగేశ్వరరావు తెలిపారు. ప్రతి ఏట సెప్టెంబర్ రెండో శనివారం వెలంగ మాత ఉత్సవాలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. ఈ ఉత్సవాలకు శ్రీకాకుళం విజయనగరం విశాఖపట్నం జిల్లాల నుంచే కాకుండా ఒరిస్సా రాష్ట్రం నుంచి కూడా భక్తులు వస్తూ ఉంటారు దీంతో సుమారు వందమంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. భక్తులు ఇటువంటి ఇబ్బందులు కలవకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేసామన్నారు. ముందుగానే వెలంగ మాత ఉత్సవం కమిటీతో మాట్లాడటం జరిగిందన్నారు. భక్తులు ఎటువంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు ముందస్తు జాగ్రత్తలు చేపట్టమన్నారు. భక్తులంతా ఈ ఉత్సవాల్లో పాల్గొని ఎవరికి ఇబ్బందుల తలెత్తకుండా పోలీసులు సహకరించాలని ఆయన కోరారు.

విశాలాంధ్ర

పేజీ : 3

శ్రీకాకుళం

శనివారం 14, సెప్టెంబర్ 2024

అంగన్వాడీ కేంద్రాలకు చేయూతనివ్వాలి

విశాలాంధ్ర-మందస: ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలు ద్వారా పిల్లలకు, గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తుందని, పిల్లల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఐసిడిఎస్ పి.వో వసుందరదేవి కోరారు. మందసలో పోషణ మహోత్సవాలు జరిగాయి. గర్భిణీలకు సీమంతాలు, పిల్లలకు అన్న ప్రసన్న కార్యక్రమాలు జరిగాయి. పిల్లల్ని అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించేందుకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ సి.హెచ్.రామలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

సీతారాంకు సంతాపం

విశాలాంధ్ర-మందస : సిపిఎం పార్టీ ఆలిండియా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి న్యూఢిల్లీలో మరణించారు. ఏచూరి మృతి పట్ల మందస బస్టాండ్ కళాసీ నాయకుడు గోపాలకృష్ణ, సిపిఎం పార్టీ ధిలీప్‌కుమార్‌లు సంతాపం తెలిపి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏచూరి దేశంలో రాజకీయ పార్టీలన్ని ఐక్యం చేసి ప్రజాస్వామ్యం పరిరక్షించడంలో తనవంతు కృషి చేశారని అన్నారు. విద్యార్థి దశ నుండి వామపక్షాల్లో చేరి సిపిఎం పార్టీలో ప్రధాన కార్యదర్శులు ఆయన చివరి క్షణం వరకు దేశ ప్రజల క్షేమం కోసం కృషి చేశారని, ఆయన లేని లోటు చాలా బాధాకరమని అన్నారు. కార్యక్రమంలో ఎస్.వల్లభ, ఎస్.చిరంజీవి, అల్లాడు కృష్ణలు పాల్గొన్నారు.

అన్నదాతలకు పెట్టుబడి సహాయం అందించాలి

విశాలాంధ్ర-పలాస: అన్నదాతలకు తక్షణమే పెట్టుబడి సహాయం కింద 20వేల రూపాయలు అందించాలని జీడి రైతు సంఘం నాయకులు తెప్పల అజయ్‌కుమార్ శుక్రవారం మాకన్నపల్లి గ్రామ సచివాలయం ఇన్‌చార్జీ డిజిటల్ అసిస్టెంట్ సోనుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 ఖరీఫ్, రబీ సీజన్లలో కరువు, తుఫాన్లులతో నష్టపోయిన పంటలకు బీమా పరిహారం అందించాలని, ఉచిత పంట బీమా అమలు చేయాలని, జిల్లా సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని, జీడికి మద్దతు ధర ప్రకటించి జీవో విడుదల చేయాలని,తిత్లీ తుఫాన్‌లో నష్టపోయిన జీడి, కొబ్బరి రైతులకు అందని 7వేలమందికి పరిహారం 2లక్షల వరకురైతు రుణాలు రద్దు చేయాలని, కొబ్బరి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతులు గార రుద్రయ్య, రాపాక చిన్నారావు, రత్నాల తేజేశ్వరరావు, జుత్తు కిశోర్, నాగు, జీవనరావు, తెప్పల కూర్మారావు, సొర్ర వీరాస్వామి పాల్గొన్నారు.

కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ

విశాలాంధ్ర-టెక్కలి: కమ్యూనిస్టు ఉద్యమ నేత సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ సీతారాం ఏచూరి మృతి భారత ప్రజాతంత్ర ఉద్యమానికి కార్మిక కర్షక ప్రజాసంఘాలుకు తీరని లోటు అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నంబూరు షణ్ముఖరావు అన్నారు. ఈ సందర్భంగా స్థానిక సిపిఎం కార్యాలయంలో కామ్రేడ్ సీతారాం ఏచూరి సంతాప సభ ఘనంగా నిర్వహించారు. అనంతరం, అతని చిత్రపటానికి పూలమాల వేసి సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సామ్రాజ్యవాదం, మతోన్మాదం విజృంభించుస్తున్న నేటికాలంలో దానికి వ్యతిరేకంగా రాజీలేని పోరాటం నిర్వహించుటలో ముఖ్య పాత్ర నిర్వహించే నాయకుడు అని అన్నారు. కామ్రేడ్ ఏచూరి చూపిన మార్గంలో మనమంతా పయనించే కార్యక్రమం చేపట్టడమే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమంతు ఈశ్వరరావు, కొల్లి యల్లయ్య, ఉర్జాన లక్ష్మణరావు, దుర్గా ప్రసాద్, న్యాయవాది మల్లేశ్వరరావు, నారాయణరావు, వైకుంఠ రావు,దాలయ్య, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పోరాటాల నిర్మాణమే ఏచూరికి సరైన నివాళి

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ప్రజా పోరాటాల నిర్మాణమే సీపీఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరికి సరైన నివాళి అని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.తేజేశ్వరరావు అన్నారు. నాగార్జున అగ్రికెమ్ పరిశ్రమ (అరిణాం అక్కివలస) వద్ద శుక్రవారం నిర్వహించిన సంతాప సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున అగ్రికెమ్ కార్మిక సంఘ నాయకులు ఎల్.రామప్పుడు, ఎం.రమణ, ఎ.సత్యనారాయణ, గణపతిరావు, చిన్న, వరదరాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఎచ్చెర్లలోని బేవరేజస్ కార్పొరేషన్ బాట్లింగ్ యూనిట్ డిపో వద్ద కార్మికులు సంతాప సభ నిర్వహించారు.

ఎచ్చెర్ల ఎస్ఐగా సందీప్

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: ఎచ్చెర్ల ఎస్ఐ గా వి.సందీప్ కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు, రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై చైతన్యం, కళాశాలల్లో ర్యాగింగ్ నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు చేపడతానని తెలిపారు. రణస్థలం మండలం నడుకుదిటివానిపాలెంలో ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావును ఆయన క్యాంప్ ఆఫీస్‌లో ఎస్ఐ సందీప్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు.

షరా మామూలే.....నడక మార్గాన విద్యార్థులు



విశాలాంధ్ర-కవిటి: జనసేన నాయకులు,విశ్రాంత డి ఎస్ పీ చౌరవతో తీర ప్రాంత మత్స్యకార గ్రామాల విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించిన అధికారులు శుక్రవారం బస్ సౌకర్యం కల్పించడంలో అధికారులు విద్యార్థులకు మొండిచేయి చూపించారు. శుక్రవారం సాయంత్రం పాఠశాల విడిచిపెట్టే సమయానికి విద్యార్థులకు బస్సు సౌకర్యం లేక సుమారు మూడు కిలోమీటర్ల మేర విద్యార్థులు నడుచుకుంటూ ఇంటికి చేరుకున్నారు.దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు షరా మామూలే అంటూ కథ మళ్ళీ మొదటికి వచ్చింది అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయం పై జనసేన నాయకులు విశ్రాంతి డిఎస్పి మాట్లాడుతూ మొక్కుబడిగా విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించకుండా విద్యార్థుల కు ప్రత్యేకంగా ఒక బస్సు కేటాయించాలని ఆ బస్సు విద్యార్థుల రాకపోకలకు వినియోగించేటట్లు సంబంధిత అధికారులు శ్రద్ధ చూపాలని ఈ సందర్భంగా కోరారు.

సామాజిక తనిఖీ సజావుగా జరిగేనా ?

- లోపాలు కప్పిపుచ్చుకునేందుకే సిబ్బంది యత్నం
- తప్పిదాలు బయటపడకుండా జాగ్రత్త పడుతున్న టీఏలు

విశాలాంధ్ర-ఆమదాలవలస: ఉపాధి హామీ పనులకు (2023-24) సంబంధించి కేంద్ర ప్రభుత్వం మార్గదర్శ కాలను విడుదల చేసి గ్రామాల వారీగా సామాజిక తనిఖీలు చేపట చేపట్టేందుకు ముందుకొచ్చింది. అందులో భాగంగా గ్రామాల వారీగా బృందాలను(డిఆర్పి సి ఆర్ పి) లను నియమించింది. ఈ బృంద సభ్యులు సంబంధిత గ్రామాలలో ఉపాధి పనులకు సంబంధించి వేతన దారుల నుంచి ఇంటింటికి వెళ్లి సమాచారం సేక రించి ఆ సమాచారాన్ని గ్రామ సభ ద్వా రా ఆమోదం పొందింప చేస్తున్నారు. అ లాగే గ్రామాలలో వేతన దారులు ఇచ్చిన సమాచారాన్ని ఫీల్డ్ అసిస్టెంట్ల తప్పిదా లు, పనులు జరిగిన తీరుపై ఆక్షేపణలు స్వీకరించి నమోదు చేసుకున్నారు. సోష ల్ ఆడిట్ బృందం వెనుక గ్రామాల్లో ఇం టింటికి తిరిగి సమాచారం సేకరిస్తున్న సమయంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెం ట్ వెంట ఉండి తమకు అనుకూ లంగా సమాచారం మార్చేందుకు ఎత్తిరిస్తున్నా రు అన్న ఆరోపణలు ఉన్నాయి. ఆడిట్ బృందాలకు ఫీల్డ్ అసిస్టెంట్లు జరిగిన పని ప్రదేశాలు చూపించటం తప్ప వారితో ఎటువంటి సత్సంబంధాలు ఉండకూడ దని నిబంధనలు ఉన్నాయి. అయితే ఇటీవల కొన్ని గ్రామాల్లో ఫిర్యాదులు ఫిర్యాదులు అందిన విషయం తెలిసి నదే. బయటపడకుండా ఆ ఫిర్యాదులు బయటపడకుండా కప్పి పుచ్చుకునే యత్నంలో భాగంగా కొందరు ఫీల్డ్ అసి స్టెంట్లు బృందాన్ని ప్రసన్నం చేసుకునేం దుకు యత్నింస్తున్నట్లు తెలుస్తుంది. జొ న్నవలస, వంజంగి, కే మునగవలస, కొత్త వలస, తోటాడ, కలివరం, నెల్లి పర్తి, గ్రా మాలను అందుకు ఉదాహరణగా చెప్ప వచ్చు. రికవరీ వచ్చినట్లయితే నిధులు వెనుకకు కట్టడం భారం అవుతుందన్న ఉద్దేశంతో ఆడిటర్లు ప్రసన్నానికి మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. అందుకు టెక్నికల్ అసిస్టెంట్లు కూడా తమపై ఆక్షే పణలు వస్తాయన్న భావనతో ముందస్తు గా వారు కూడా ఆది బృందానికి సద్ది చెప్పడంతోపాటు ఎటువంటి లోపాలు బయటపడకుండా చూడాలని చెబుతు న్నట్లు ఆ శాఖలోనే చర్చించుకోవడం విశేషం. జీకే వలస, ఎన్ టి వాడ, కే మునగవలస, కలివరం గ్రామాల్లో గ్రామా లకు చెందిన ఉపాధి సిబ్బంది కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారం. క్షేత్ర స్థాయిలో జరిగిన లోపాలు బయటప డితే టెక్నికల్ అసిస్టెంట్లు, ఈసీ ఉన్నత అధికారులకు సంజాయిషీ ఇచ్చుకోవా ల్సి వస్తుందని ఆలోచనతో ముందస్తు జాగ్రత్తలు పడుతున్నట్లు తెలుస్తుంది. ఇటువంటి ఆటుపోట్లు కొంతమంది ఉపాధి సిబ్బంది ఒత్తిడిల మధ్య ఆడిట్ బృందం ఎలా ముందుకు వెళు తుందో ఎందుకు 18వ తేదీ వరకు వేచి చూడాల్సిందే.

రవీంద్రభారతి లో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే

విశాలాంధ్ర-ఆమదాలవలస: స్థానిక ఆమదాలవలస రవీంద్రభారతి పాఠశాలలో ఘనంగా గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు నిర్వహించారు. విద్యార్థుల తా తయ్య,అమ్మమ్మ, నానమ్మలు పాల్గొన్నా రు. పిల్లవాడిని ఎవరు ఎక్కువగా ముద్దు గా చూసుకుంటారు అని అడిగినప్పుడ ల్లా చాలా మంది తాతయ్య అనే సమా ధానం చెబుతారు. తాతా మామ లను మనవళ్లు ఎక్కువగా అభిమానిస్తారు మరియు ప్రేమిస్తారు. వాళ్ళు మనవలు, మనవరాళ్లు చేసిన తప్పులను సరిదిద్దుతూవుంటారు. వారు ఏ కుటుంబ వ్యవ స్థకైనా మద్దతు ఇస్తారు.తాతలు మా కథకులు, వ్యక్తిగత గేమ్ సెంటర్, ఇష్టమై న కుక్, మర్యాద పూర్వక ఉపాధ్యాయు లు మరియు బేషరతు ప్రేమ సమూహం. వారికి అనేక పాత్రలు ఉంటాయి. మన వాళ్ళకి వాళ్ళే హీరోలు. వారి కష్టాలు మరియు కష్టాల గురించిన కథలు జీవి తాంతం యువ మనస్సు లకు ఎల్లప్పు డూ స్ఫూర్తిని స్తాయి. అవసరం వచ్చిన ప్పుడల్లా మనవాళ్లను రక్షించేందుకు వస్తుంటారు. కలలు మరియు ఊహలను అభివృద్ధి చేయడంలో తాతా మామలు సహాయం చేస్తారు. అవి మన ఆత్మను పెంపొందిస్తాయి మరియు మానసికఎదు గుదలను ప్రోత్సహిస్తాయి అదే సమయం లో మనకు స్వీయ-విలువ భావాన్ని ఇస్తా యి. వారు లీడర్లు మరియు ప్రేరేపకులు. వారు చిన్నారులకు భావోద్వేగ మరియు సామాజిక భద్రతా అవసరాలకు మద్దతి వ్వడం వలన వారు పోషకులుగా ఉంటా రు. పెరుగుతున్న విడాకుల రేటు, టీనేజ్ హింస, చిన్న వయస్సులో అవాంఛిత సంస్కృతికి అతిగా బహిర్గతం తల్లిదం డ్రుల డిమాండ్లు మరియు ఇతర సామా జిక సమస్యలతో, విలువలు ఇవ్వడంలో తాతామామల పాత్ర చాలా ముఖ్యమై నది. వారి వయసును మరచి చిన్నారు లతో గ్రాండ్పేరెంట్స్ చేసిన నృత్యాలు, ఆటపాటలు అందరినీ ఎంతగానో ఆకట్టు కున్నాయి. కార్యక్రమములో పాఠశాల ప్రిన్సిపాల్ ఎమ్. టినేష్ చిన్నారులు గ్రాండ్ పేరెంట్స్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సర్దుబాటులో అధికారులు ఇష్టారాజ్యం

- ఎస్టీయు జిల్లా అధ్యక్షులు యస్. వి.రమణ మూర్తి

విశాలాంధ్ర-ఆమదాలవలస: సర్దుబాటు పేరిట ప్రాథమికోన్నత పాఠశా లలకు మంగళం పాడేటట్లు ప్రభుత్వ చ ర్యలున్నాయని ఎస్టీయు జిల్లా అధ్యక్షు లు యస్. వి.రమణ మూర్తి పలికారు. ఎక్కువ మంది విద్యార్థులుంటే ప్రాథమి కోన్నత పాఠశాలలను ఉన్నత పాఠశాల గా ఉన్నతీకరించడం చేయాలి లేని పక్షం లో అలానే ప్రాథమికోన్నత పాఠశాలగా కొనసాగించాలిగాని అందుకు విరుద్ధంగా విద్యార్థులు సంఖ్య తగ్గారన్న కారణంగా గతంలో ఉన్న ప్రాథమికోన్నత పాఠశాల లోని భోధనాసహాయకు లను తొలగించా రు. ఇప్పుడు సర్దుబాటు పేరిట ఉన్న భాషా పండిట్లను కూడా వేరే పాఠశాల లకు కేటాయిస్తే అక్కడ ఉన్న ప్రాథమికో న్నత తరగుతుల విద్యార్థుల పరిస్థితి ఏమిటి వారికి హిందీ, తెలుగు భాషలు భోధించేవారు ఎవరు? అసలు రానున్న విద్యా సంవత్సరంలో 6,7,8 తరగతుల లో విద్యార్థులు చేరుతారా? దీనికి అధి కారులు సమాధానం చెప్పాలన్నారు. అధికారులు నిర్వాకం చూస్తుంటే రాను న్న విద్యా సంవత్సరంలో ప్రాథమికో న్నత పాఠశాలలను మూసి వేసే ఆలోచన చేస్తున్నట్లు కనిపిస్తుందని ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొగరాం పాఠ శాల నందు ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో ప్రభుత్వ కుట్ర కోణాన్ని వెల్లడించారు.ఇంకా ఆయన మాట్లాడు తూ ప్రభుత్వం మాధ్యమంపై స్పష్టత ఇవ్వకపోవడం పదోతరగతి విద్యార్థుల పట్ల శాపంగా మారే అవకాశం వున్నదని, విద్యాసంవత్సరం ప్రారంభం అయ్యి నా లుగో నెల గడుస్తున్నా భోధనా మాధ్య మంపై ఎటూ తేల్చకపోవడం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పట్ల వారికున్న శ్రద్ధ ఏపాటిదో అర్థం అవుతుంది అన్నా రు.ఇక మీదటఅయినా అధికారులు తీసుకున్న నిర్ణయాలు ప్రభుత్వ పాఠశా లలను బలోపేతం చేసేలా ఉండేలా చూడాలని పాలక పెద్దలు పెండింగ్ డిఏ ఎరియర్లు, డిఏలు, ఐఆర్ లపై స్పష్టమైన ప్రకటన చేయాలని పురపాలక పాఠశాల లో వెంటనే బదిలీలు పదోన్నతలు చేప ట్టాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో మండల నాయుకులు రమేష్, రమణమూర్తి, రామచంద్ర ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బోన్ మారో ట్రాన్స్పుటేషన్కు ఆర్థిక సాయం

ఎస్ఎంసి కాంట్రాక్టర్స్ బృందం సహకారం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: భోన్ మారో వ్యాధితో బాధపడుతున్న అల్లు భవానీకి శ్రీకాకుళం మున్సిపల్ కాంట్రాక్టర్లు, వారి స్నేహితులు సంయుక్తంగా ఆర్థిక సాయం శ్రీకాకుళం శాసనసభ్యులు గొండు శంకర్ చేతులు మీదుగా శుక్రవారం అందజేశారు. బోన్ మారో వ్యాధితో బాధపడుతున్న ఆమదాలవలస మండలం కుద్దిరాం గ్రామానికి చెందిన అల్లు హరి కుమార్తె అల్లు భవాని డిస్కేస్టిక్స్ సిండ్రోమ్ అనే అరుదైన వ్యాధితో బాధపడుతున్నందున వైద్యుల సూచన మేరకు బోన్ మారో ట్రాన్స్ఫ్లేషన్ చేయవలసి ఉన్నదని తెలియజేశారు. వీటికి సుమారు 20 లక్షల వరకు ఖర్చు అవుతున్నందున కుటుంబ సభ్యులు ఆర్థిక పరిస్థితి దయనీయ స్థితిలో ఉన్నందున శ్రీకాకుళం మున్సిపల్ కాంట్రాక్టర్స్ వారి స్నేహితులు సంయుక్తంగా 75,500 రూపాయలను సేకరించి పాప తల్లిదండ్రులకు అందజేశారు . ఈ సందర్భంగా శాసనసభ్యులు వెంటనే స్పందించి వైద్యానికి అవసరమైన ఖర్చులను ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సమకూర్చేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రెడ్డి గిరిజ శంకర్, గొండు శ్యామ్, శ్రీకాకుళం మున్సిపల్ కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

"ప్రజా సమస్యల పై పోరాటం చేస్తా"

విశాలాంధ్ర-టెక్కలి: అఖిల భారత హిందూ మహాసభ పార్టీ టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జిగా ఎన్నికైన లక్ష్మీపురం పాపారావు కు స్థానిక ఎస్టీ బాలుర వసతి గృహంలో ఏపీ నిరుద్యోగ పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలసముద్రం సూర్యం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ వర్గాల హక్కులు సాధనకై కృషి చేయాలని, అలాగే అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని, నిరుద్యోగ నిర్మూలనకు కృషి చేయాలని, మానవ వనరుల అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాలని, ఆయన అన్నారు. అనంతరం సన్మాన గ్రహీత లక్ష్మీపురం పాపారావు మాట్లాడుతూ నాపై ఎంతో నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన పార్టీ అధ్యక్షులు గుండ్లు మల్లికార్జున కు, కార్తికేయలకు ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పై పోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు ఎల్ రామచంద్రుడు, డి దుర్యోధన, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆటో ఢీకొని ద్విచక్ర వాహనదారుడు మృతి

విశాలాంధ్ర-పూసపాటిరేగ : మండలంలోని గోవిందపురం గ్రామం వద్ద విజనగరం వైపు నుంచి చింతపల్లి వెళ్తున్న విచక్ర వాహనదారుడు కొయ్య రమణ(30) తండ్రి రామ కొండయ్య ను ఎదురుగా వస్తున్న ఆటో రోడ్డు మలుపులో ఢీకొట్టడంతో అతను తలకు బలమైన గాయం తగిలింది. వెంటనే అదే ఆటోపై ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా వైద్యులు పరీక్షించి అప్పటికే అతను మరణించాడని తెలియజేశారు. విషయం తెలిసిన స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్ సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

జాగ్రత్తలు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చు

విశాలాంధ్ర-మెలియాపుట్టి: వరి పంటసాగులో ప్రస్తుతం పంట పొట్టదశకి చేరువలో ఉన్నాయని, ఈ దశ వరిపంటకి చాలా కీలకమని వ్యవసాయధికారుల సూచనలు, సలహాలను రైతులు పాటించి ముందుకు సాగితే అధిక దిగుబడిన సాధించవచ్చునని పలాస వ్యవసాయ సహాయకులు లింగాల వెంకట మధుబాబు అన్నారు. మెలియాపుట్టి మండలం, ఉదంతం వెలుగులోకి పరుశురాంపురం రైతు సేవా కేంద్రం పరిధిలో ఆత్మ ఆధ్వర్యంలో మండల వ్యవసాయ ఆధికారి దానకర్ణుడు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు రైతులుకి శిక్షణ కార్యక్రమము నిర్వహించారు. పలాస వ్యవసాయ సహాయ సంచాలకులు లింగాల మధుబాబు మాట్లాడుతూ ఈ దశలో వరి పంటలో అనేక రకాల తెగుళ్ల మరియు పురుగులు ఆశించే అవకాశం ఉందని దానికి అనుగుణంగా రైతులు పొలాల్లో పరిశీలించి ఏదైనా సమస్యలు ఉన్న రైతులు సేవకేంద్ర అధికారిని సంప్రదించాలని అనేక అంశాలతో రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమములో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ సహాయ సంచాలకులు సిహెచ్. వెంకటరావు, కెవికె శాస్త్రవేత్త కిరణ్ కుమార్, మండల వ్యవసాయధికారి దానకర్ణుడు, సర్పంచులు తెంబూరు ప్రసాదు, ఈశ్వరరావు, కూటమి నాయకులు, రామ్మూర్తి, రామకృష్ణుడు, దుర్యోధన, మోహనరావు, వ్యవసాయ సహాయకులు శరత్ కుమార్ రెడ్డి, నరేంద్ర, సూర్య, లోకేష్, రైతులు తదితరులున్నారు.

ఈ పంట నమోదు తప్పనిసరి : వ్యసాయాధికారి హరికృష్ణ

విశాలాంధ్ర-భోగాపురం : వరి వేసిన ప్రతి రైతు ఈ-పంట నమోదు చేసుకోవాలి. దీనివలన పంటకు ఇన్సూరెన్స్ ,ధాన్యం కొనుగోలు చేసుకోవడానికి ఉపయోగపడుతుంది. ఈ- పంట నమోదుకు ఇంకా మూడు రోజులు మాత్రమే వ్యవధి ఉందని మండల వ్యవసాయ అధికారి హరికృష్ణ అన్నారు. భోగాపురం రంపం పొలంలో శుక్రవారం వరి పంటపై పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి సాగులో రైతులు తప్పనిసరిగా రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల వెడల్పుగా కాలిబాటలు తీసుకోవాలి. దీనివలన పంటకు గాలి, వెలుతురు సమానంగా తగలడంతో దోమల ఉధృతి తగ్గుతుందని తెలిపారు. వరి పంటలు వేసిన రైతులతో వారంలో ఒకరోజు సమావేశం నిర్వహించి ఆ వారంలో వరి సాగులో తీసుకోవలసిన జాగ్రత్తల గురించి చర్చించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పంట కాలములో 14 వారాలు పొలంబడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. నాట్లు వేసేటప్పుడు వరి నారు చిగురులు తుంచి నాట్లు వేయాలి. దీనివలన వరి చీడ పురుగు ఉధృతి తగ్గించవచ్చు. వరి పొలాన్నిఅడపా దడపా ఆరబెట్టడం వలన దోమపోటుని నివారణ చేయవచ్చని అన్నారు. కార్యక్రమంలో రెడ్డీస్ ఫౌండేషన్ ప్రతినిధి హరి బాబు, సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

జెఎన్‌టియు గురజాడలో ఫ్రెషర్స్ డే వేడుకలు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జేఎన్టీయూ గురజాడ విశ్వవిద్యాల యంలో. శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ సిబిఐ జాయింట్ డైరెక్టర్ జెడి లక్ష్మీనారాయణహాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థిని ,విద్యార్థులు ప్రతిరోజు విశ్వవిద్యాలయంలో గల రెండు ఆలయాలను సందర్శించాలని సూచించారు. అందులో మొదటిది గ్రంథాలయం రెండవది ఆటస్థలం మొదటిద్ని,నాన్ని పెంచుతుంది రెండవది మనలో ఆరోగ్యాన్ని మరియు ధైర్యాన్ని పెంచుతుందని తెలియజేశారు అంతేగాక భారతదేశం మీ అందరి కోసం , మీరు ఎటువంటి ఇన్నోవేషన్స్ చేస్తారని ఎదురు చూస్తుందన్నారు. భారతదేశం ప్రపంచ దేశాలలో నెంబర్ వన్ దేశంగా తీర్చిదిద్దే బాధ్యత మీ చేతుల్లో ఉందని గుర్తు చేశారు. ఇది సాధించాలంటే ప్రతి విద్యార్థి నాలుగు అంశాలపై శ్రద్ధ వహించాలని కోరారు. అవి ఏమిటంటే ఎందుకు, ఏమిటి, ఎలా అనే రీతిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలి. కార్యక్రమంలో కళాశాల ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ ఆర్ రాజేశ్వరరావు, ఉప ప్రధానాచార్యులు జిజే నాగరాజు , సమన్వయకర్త, విభాగ అధిపతి డాక్టర్ ఎం సౌభాగ్య లక్ష్మి , విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. విభాగాధిపతులు పాల్గొన్నారు.

298 మద్యం బాటలను పట్టుకున్న పోలీసులు

విశాలాంధ్ర-బాడంగి: అక్రమంగా298 మద్యం బాటిల్స్ ను తరలిస్తున్న ఇద్దరిపై, అక్రమంగా అధిక ధరల తీసుకుని మధ్యమును విక్రయించిన నలుగురిపై గురువారం కేసు నమోదు చేశామని బొబ్బిలి రూరల్ సిఐ నాగేశ్వరావు తెలిపారు. మండలంలో రావివలస గ్రామ సమీపంలో ఉన్న చెరువు వద్ద వాహనాలను ఎస్.ఐ. తారక ఈశ్వరరావు తనిఖీ చేస్తుండగా ఇద్దరు వ్యక్తులు వారిని చూసి పారిపోవడం తో వారు వెంటపడి పట్టుకోవడం జరిగని, వారి వద్ద 298 మద్యం బాట్లను స్వాధీనం చేసుకున్నామని రూరల్ సిఐ తెలిపారు.. వాడాదు గ్రామానికి చెందిన ఏ శంకరరావు, రెడ్డి రాఘవరావు లు అక్రమంగా మద్యం తరలిస్తుండగా వాటిని స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. వాటిని విక్రయించిన బాడంగి వైన్ షాప్ సూపర్వైజర్ బాలాజీ రావు తో పాటు రామకృష్ణ పప్పుల రామానాయుడు మామిడి రాములు పై కూడా కేసు నమోదు చేసామని ఆయన తెలిపారు. ఏపీ ఎక్సైజ్ చట్టం ప్రకారం ఒక వ్యక్తికి మూడు మద్యం బాటిల్స్ నే విక్రయించి వలసి ఉండగా ఇద్దరు వ్యక్తులకు 2 98 మద్యం బాటిళ్లను వైన్ షాప్ సూపర్వైజర్ విక్రయించారని అన్నారు. ఇది చట్టరీత్యా నేరం కావున వారిపై కూడా కేసు నమోదు చేశామన్నారు. విక్రయదారులు నుంచి ఒక బాటిళ్లకు 20 రూపాయలు చొప్పున అధికము గా తీసుకుని శంకర్రావుకు రాఘవకు విక్రయించారు. ఇటువంటి చట్ట రీత్యా నేరపూరిత మైన చర్యలకు ఎవరైనా పూనుకుంటే కఠినంగా శిక్షిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బాడంగి ఎస్సై తారకేశ్వరరావు తోపాటు పలువురు సిబ్బంది పాల్గొన్నారు.

ల్యాప్ టాప్ లను తిరిగి అప్పగించాలని ఒత్తిడి చేయడం తగదు ...

విశాలాంధ్ర-పొందూరు: సుమారు నాలుగు సంవత్సరాల క్రితం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విసిఆర్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలకు అందించిన డెల్ కంపెనీ ల్యాప్ టాప్ లను తిరిగి అప్పగించాలని ఒత్తిడి చేయడం తగదని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు పూజారి హరిప్రసన్న, ప్రధాన కార్యదర్శి పేడాడ క్రిష్ణారావు లు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం ఈ ల్యాప్ టాప్ లను పాఠశాలల్లో అనేక ఆన్లైన్ పనులకు ప్రధానోపాధ్యాయులు ఉపయోగిస్తున్నారని, ఉపయోగంలో ఉన్న ల్యాప్ టాప్ లను హెచ్.ఎం లపై ఒత్తిడి తెచ్చి తిరిగి ఇమ్మనడం ఎంతవరకు సమంజసమని అధికారులను ప్రశ్నిస్తున్నారు. గత రెండు సంవత్సరాలుగా ఎటువంటి నిధులు మంజూరు చేయకపోగా అవసరాలకు ఉపయోగపడుతూ వినియోగంలో ఉన్న వాటిని అందుబాటులో లేకుండా చేయడం తగదు. చాలా పాఠశాలల్లో సొంత ఖర్చులతో ప్రింటర్ లను కూడా సమకూర్చుకొని జాగ్రత్తగా వాడకం చేస్తుండగా అర్థాంతరంగా తిరిగి అప్పగించాలని చెప్పడంలో అర్థం లేదు.గతంలో కంప్యూటర్ ఇన్స్ట్రక్టర్ లను నియమించి విద్యార్థులకు కంప్యూటర్ విద్యను అందించారు. ప్రస్తుతం ఉన్న ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్స్ తో డిజిటల్ బోధన జరుగుతున్నప్పటికీ ఆఫీసు పనికి ఉపయోగపడదు కాబట్టి ల్యాప్ టాప్ లను తిరిగి అప్పగించాలనే అధికారుల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

విజయవాడ వరద బాధితులకు పత్రిక, ఛానల్ విలేకరుల సాయం

ఎమ్మెల్యే బేబీ నాయన కు 30 వేలు అందజేత

విశాలాంధ్ర-బొబ్బిలి: విజయ వాడ వరద బాధితులకు అండగా స్థానిక పత్రిక విలేఖరులు, వివిధ ఛానల్ లో పనిచేస్తున్న విలేకరులు 30 వేల రూపాయలు విరాళం మొత్తాన్ని శుక్రవారం ఎల్యే బేబి నాయన ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేయాలని నగదును అందజేశారు. అందించిన జర్నలిస్ట్ దాతల వివరాలు విశాలాంధ్ర దినపత్రిక రిపోర్టర్ రేఖ తౌడు, వెయ్యి రూపాయలు. కందుల శ్రీనివాసరావు (వాసు) (ఆంధ్రజ్యోతి) రెండు వేల రూపాయలు ఆచారి (వార్త) 1500. గిరడ జి.పోలి నాయుడు (ఈనాడు) ఒక వేయి రూపాయల. వ్యాస్ (సాక్షి) వేయి రూపాయలు. రాజ్ మోహన్(సాక్షి)(ప్రస్తుతం టీచర్) వేయి రూపాయలు. రూంఖాన .రమేశ్ (టీవీ 5) వేయి రూపాయలు. రవి శంకర్ సీనియర్ జర్నలిస్ట్ ఒక వేయి రూపాయలు. జగదీశ్ (ప్రజాశక్తి రూరల్ ఒక వేయి రూపాయలు. మహమ్మరఫీ (10టీవీ) ఒక వేయి రూపాయలు. బుజ్జి (ఏ బి ఎన్) ఒక వేయి రూపాయలు, రఘు (ఎన్ టీ) ఒక వేయి రూపాయలు, రెడ్డి సింహాచలం(సూర్య, ఒక వేయి రూపాయలు , భాస్కర్ (వాజి టీవీ)హర్ష (మహా టీవీ వెంకట్ నాయుడు (ఎం వీ న్యూస్) రాజ్ కిరణ్ (సత్య విజన్ హేమంత్ (మెట్రో) వెయ్యి రూపాయలు చొప్పున, జగన్.(ప్రజాశక్తి) ఐదు వందలు,నాగరాజు (ప్రజాశక్తి బాడంగి) సత్యనారాయణ(ఈనాడు బాడంగి) . కోట్ల రాము(6టీవీ) పితాని శ్రీను(ఎచ్ ఎం టీవీ) సత్యనారాయణ(సాక్షి యాడ్స్) రాజేష్ (99 టీవీ) హరి భారత్ ఎక్స్ప్రెస్ ,వెంకీ నాయుడు(ప్రైమ్ న్యూస్) సిరిపురపు రాజు(ఆర్ న్యూస్) చంద్ర (ఈనాడు రూరల్) . తెంటూ రమేష్ నాయుడు (సి వి ఆర్ న్యూస్ నందమూరి రమణ మూర్తి (సంతోషం టీవీ) శనపతి రాజు (స్వతంత్ర టీవీ) రామకృష్ణ (జన దీపిక పేపర్) శంకర్ (ఐ న్యూస్) ఐదు వందలు చొప్పున మొత్తం 30 వేల రూపాయలు సేకరించారు, ఈ నగదు మొత్తాన్ని సీఎం రిలీఫ్ ఫండ్ కి అందజేయాలని ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబినాయన) అందజేశారు. తమ సహకారం అందించామని విలేకరులంతా ఎమ్మెల్యే బేబీ నాయన కు తెలపగా విరాళాలు అందజేసిన విలేకరులకు కృతజ్ఞతలు తెలిపారు.

అధికారులు సీజ్ చేసిన పిడిఎస్ బియ్యంను పరిశీలన

విశాలాంధ్ర-చీపురుపల్లి: విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు సీజ్ చేసిన పిడిఎస్ బియ్యమును ఎమ్మెల్యే పాయింట్ చీపురుపల్లి వారికి అప్పగించారు మెరకముడిదాంమండలంలో శ్రీకాకుళం ఎన్ఫోర్స్మెంట్ మరియు విజిలెన్స్ డిపార్ట్మెంట్ అధికారులు పౌరసరఫరాలడెప్యూటీ తహసిల్దార్ పీ రామారావు మండల రెవెన్యూ అధికారి , గ్రామ రెవెన్యూ అధికారి తనికీలలో పట్టుబడిన అక్రమ బియ్యం 37600కేజీలు సీజ్ చేసినట్లు డిప్యూటీ తాసిల్దార్ పి రామారావు తెలిపారు.